కర్నూలు । నంద్యాల
వార్త
2 ఆగస్టు, 2024 శుక్రవారం పేజీలు 4

# యుఏఈ నుండి భారీగా పెట్టుబడులు తీసుకువస్తాం : మంత్రి టీజీ భరత్

**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** యుఏఈ నుండి ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నామని రాష్ట్రపరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. గురువారం విజయవాడలోని ఓ హోటల్‌లో ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు అధ్వర్యంలో యుఏఈ ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ మరియు ఇన్విస్టిమెంట్ రౌండ్ టెబుల్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో యుఏఈ అంబాసిడర్ అబ్దుల్ నసిర్ జమాల్ అల్ శాలి, ఏపీతో పాటు దుబాయ్ వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టెందుకు ఉన్న అవకాశాలను




మంత్రి టీజీ భరత్ వారితో చర్చించారు. అంబాసదర్ అబ్దుల్ నసిర్ జమాల్ అల్‌షాలి మాట్లాడుతూ ఏపీలో పెట్టాలనుకున్న ప్రాజెక్టులు గత ఐదేళ్లల్లో పక్కకు వెళ్లాయన్నారు. మొదటగా ఈప్రాజెక్టల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ఏపీలో పెట్టుబడులు పెట్టెందుకు తాము అసక్తిగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రకాల పరిశ్రమలుపెట్టెందుకు అవకాశం ఉందన్నారు. గడిచిన ఐదుసంవత్సరాల్లో లులుతో పాటు పలు కంపెనీలు ఏపీ నుండి వెళ్లిపోయాయని చెప్పారు. తమ ప్రభుత్వంలో యుాఏఈ నుండి భారీగా పెట్టుబడులు తీసుకువస్తామన్నారు. గతంలో యుాఏఈ పెట్టుబడిదారులు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించే దిశలో ముందుకు వెళ్తామన్నారు. అప్పుడే ఏపీలో పెట్టుబడులు పెట్టెందుకు అసక్తికనబరుస్తారన్నారు. నూతన పారిశ్రామిక విధానం తీసుకువచ్చి పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తల్లో నమ్మకం కలిగిస్తామన్నారు. సిఎం చంద్రబాబుతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. యుాఏఈ వ్యాపార ప్రతినిధులు పలు ప్రజెంటేషన్లు ఇచ్చారని మంత్రి టీజీ భరత్ తెలిపారు.

# శ్రీశైలం డ్యాం నుండి బిరబిరా సాగిపోతున్న కృష్ణమ్మ..!

**: 10 గేట్లతో పరవళ్లు తొక్కుతున్న గంగమ్మ**

శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు01,ప్రభాతవార్త శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్‌కు బిరబిరా కృష్ణమ్మ సాగిపొతుంది.గురువారంనాడు లక్షాలాది క్యూసెక్యుల నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం ఇంజనీర్లు 10 రెడియల్ క్రస్టిగేట్లను 18 అడుగుల ఎత్తు మేరకు తెరచి నీటిని విడుదల చేయడం జరుగుతుంది.వడివడిగా సాగిపోతున్న కృష్ణమ్మ అందాలను చూస్తూ యాత్రికులు మురిసి పోతున్నారు.కృష్ణమ్మ చిరుజల్లులతో యాత్రికులు సందండి చేస్తున్నారు.శ్రీశైలం జలశయంకు సందర్శకులు తాకిడి రోజురోజుకు పెరుగు తుండడంతో వాహనాల రద్ది కూడా పెరిగింది. జలకళను సంతరించుకున్న శ్రీశైలం డ్యాం చూపరులకు కనువిందు చేస్తుంది.కదలిపోతున్న జలదారాలతో రిజర్వయర్ పరిసర ప్రాంతాలన్ని వర్షపు జల్లుతో తడిసి ముద్దాయితున్నాయి.ఈ సుందర దృష్యం చూసేందుకు యాత్రికులు తండోప తండాలుగా శ్రీశైలం డ్యాం వద్దకు తరలివస్తున్నారు.గంగమ్మ అందాలను చూస్తూ సందర్శకులు తమ చరవాణిలో బందించు కుంటున్నారు.ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాం 10 రెడియల్ క్రస్టిగేట్లను తెరచి ఒక్కొక్కటి 18 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 4,31,370 క్యూసెక్యూల నీరు,కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 24,917 క్యూసెక్యుల నీరు,ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసెక్యుల నీరు మొత్తం 4,91,602 క్యూసెక్యుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా ఎగువ పరివాహ ప్రాంతమైన జూరాల గేట్ల ద్వారా 2,98,827 క్యూస్యెక్యుల నీరు,విద్యుత్ ఉత్పత్తి గుండా 17,812 క్యూసెక్యుల నీరు,సుంకేసుల నుండి 1,47,380 క్యూసెక్యుల నీరు,మొత్తం శ్రీశైలం డ్యాంకు ఇన్‌ప్లోగా 4,64,019 క్యూసెక్యుల నీరు వచ్చిచేరుతుంది.కాగా గురువారం సాయంత్రం 6 గంటలకు డ్యాం నీటిమట్టం 883.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 208.7210 టియంసిలుగా నమొదు అయింది.లక్షాలాది క్యూసెక్యుల నీరు జలశయంకు వచ్చిచేరుతుండడంతో ఇంజనీర్లు ఎప్పటికప్పుడు అంచన వేస్తు డ్యాం క్రస్టిగేట్ల సంఖ్యాను పెంచుతు,ఎత్తును కూడా పెంచుతున్నారు.



# అబివృద్ధిని పరుగులు పెట్టించి.. ఏపిని నెంబర్ వన్‌గా తయారుచేస్తా..!

- మననీరు-మన సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత
- అబివృద్ధిని పరుగులు పెట్టించి ఏపిని నెంబర్ వన్‌గా తయారుచేస్తా
- ప్రతి ఎకరాకు నీరందించి సీమలో కరువు లేకుండా చేస్తా
- వ్యవసాయ ఆదారిత మరియు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు





**నంద్యాల, ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి :** మన నీరు మన సంపద దానిని కాపాడుకోవడం మన అందరి బాద్యతని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపు నిచ్చారు. గురువారం శ్రీశైలంలో పర్యటించిన ముఖ్యమంత్రి సుండిపెంట గ్రామంలో వాటర్ యూజర్స్ అసోషియేషన్‌తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మనకు మంచి రోజులు వచ్చాయి ఇప్పుడే శ్రీశైలం భ్రమరాంభ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని శ్రీశైలం ప్రాజెక్టులో పరవళ్ల తొక్కుతున్న కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. గతంలో 20సంవత్సరాల క్రితము జూలై నెలల్లో శ్రీశైలం నిండింది ఇప్పుడు మరలా నిండుగా పరవళ్లతొక్కుతోంది. ప్రజలందరి అవీస్సులు మల్లన్నస్వామి అనుగ్రహము లబించింది. రాయలసీమలో ప్రతి ఎకరాకులు నీర ందించి సీమలో కరువు అనేది లేకుండా చేయడము మనందరి బాద్యత ఇది దివంగత ఎన్‌టిఆర్ కళ.మొదటి సారిగా కృష్ణా మిగులు జలాలు వాడుకోవచ్చుఅని చెప్పిన నాయకుడు ఎన్టీఆర్ అయన అనేక ప్రాజెక్టులు తీసుకువచ్చారు. తెలుగంగ ద్వారా రాయలసీమకు నీరు ఇచ్చిన తర్వాతనే చైన్నైకి నీరు ఇస్తామని చెప్పి దాని సాద్యం చేసిన మహానీయుడుఎన్టీఆర్ హంద్రీనీవా,యస్ఆర్‌బిసి గాలేరు రిజర్వాయరు ప్రారంబిస్తే వాటిని నేను పూర్తి చేశాను. ఐదేళ్లదాదాపు రూ 69వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము.వీటి కొరకు గతీ ప్రభుత్వంలో ఖర్చుపెట్టింది కేవలమురూ 19 వేల కోట్లు మాత్రమే మేము దాదాపు ప్రతి సంవత్సరము రూ 13600 కోట్లు ఖర్చుపెట్టాం. హంద్రీనీవా కొరకు ఐదేళ్లల్లో రూ 5520కోట్లు ఖర్చు చేశాం.గత ప్రభుత్వం కేవలము రూ 515 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. అలాగే మేము గాలేరునగరికి రూ 2050కోట్లు ఖర్చువేస్తే వారు రూ 448కోట్లుఖర్చు చేశారు., రాయలసీమ మిగులు జలాలు అవసరమే లేదని చెప్పారు. కానీ వాటి కొరకు మా పొరిట్పఓరాటము చేస్తాం.మొన్నటి ఎన్నికల్లో ఒక సూనామి కొన్ని చోట్ల95వేల భారీ మెజార్టి కూడావచ్చింది.మీకు ఇచ్చన హామీలను నెరవేర్చడానికి ఎన్డిఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది.శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నిండుగా ఉంది అలాగే నాగార్జునసాగరు, పులిచింతల కూడ నిండుగాఉన్నాయి. సముద్రము లోకి వెల్లె నీటిని అన్ని ప్రాజెక్టులకు పంపితేకరువుఅనేది ఉండదు నీటి విలువ ఎనలేనిది. దీనిని కాపాడుకుంటే శాశ్వత పరిస్కారము అబిస్తుంది.నీరు ఉంటే సాగు పెరుగుతుంది.అహార ఉత్పత్తులు పెరుగుతాయి. పుస్కలంగా ఉపాది లబిస్తుంది.మీ అందరిలో ఒక బాద్యత ఉండాలి.నీరు మన సంపద నీరు ఉంటే సంపద సృష్టించేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. హైడ్రో విండ్ పవర్ ప్రాజెక్టుఉలు ఉన్నాయి. రాయలసీమలో పెద్దఎత్తున వ్యవసాయ అదార పరిశ్రమలు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రావడానికి కృసి చేస్తున్నాము.ఇందుకు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అబివృద్ధి చేస్తాం.మనందరికి మంచి గాలి, అహారం, నీరు కావాలి ప్రజలందరూ కూడా ఒక బాద్యత తీసుకుని నీటిని సంరక్షణ చేయాలి.యువతలో నైపుణ్యాలు నెర్పించడానికి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఒక సంకల్పంతో ముందుకువెల్లుతున్నాము రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా చేస్తాం ఉస్సిలకు ఎబిసిడి కేటగిరైజేషన్ సబబుని సుప్రింకోర్టు అమోదించింది.సామాజిక న్యాయం అందరికి కావాలి.జనాబా ప్రాతిపదికన ప్రతి కులం మతం వర్గం వారికి న్యాయం చేస్తాం. ఎక్కడ పేదవారు ఉంటే అక్కడ మా ప్రభుత్వం ఉంటుంది. సమాజములో బాగుపడ్డవారు గ్రామాల్లో పేదవారిని పైకి తీసుకువచ్చే బాద్యత తీసుకోవాలి. రాష్ట్ర మంత్రులు బిసిజనార్దనరెడ్డి యన్‌యండి ఫరూక్, నిమ్మలరామనాయుడు, జిల్లా కలెక్టరు రాజకుమారి, నంద్యాల యంపి బైరెడ్డి శబరి,ఎమ్మెయల్ఎలు బుడ్డారాజశేఖరు, భూమా అఖిలప్రియ.గౌరుచరిత, కోట్ల సూర్య ప్రకావ్‌రెడ్డి గిత్తజయసూర్య ఎమ్మెయల్‌సిలు వివిద నాయకులు వాటర్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా సుజల స్రవంతి పథకం నుండి నీటి విడుదల



**నందికొట్కూరు,ఆగష్టు 1,ప్రభాతవార్త:** మల్యాల హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం ద్వారా గురువారం ప్రత్యేక పూజలు చేసి రెండు పంపుల ద్వారా అధికారులు నీటిని విడుదల చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలల మేరకు 8, 10, పంపుల ద్వారా ఒక్కోక్క పంపు నుంచి 337 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. ఈ సంధర్భంగా అధికారులు మాట్లాడుతు నేషనల్ హైవే పనులు జరుగుతున్న అక్కడ అన్ని చర్యలు తీసుకొని ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద ప్రవాహంతో కృష్ణానది జలాలు రోజురోజుకు పెరుగుతుండడంతో రెండు పంపుల ద్వారా హంద్రీనీవాకు నీటిని వదిలినట్లుగా వారు తెలిపారు. 774 క్యూసెక్కుల నీటిని ఉమ్మడి జిల్లాలతో పాటు అనంతరపురం, చిత్తూరు జిల్లాల ప్రజలకు త్రాగు నీటి, సాగునీటి కోసం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జలవనరులశాఖ ఎస్.ఈ. రాంగోపాల్, ఇ.ఇ.సురేష్, డి.ఇ. నాగబూషణం, జడ్పీటిసి కలీల్లాబేగం , మల్యాల సర్పంచ్ ఎల్లనాయుడు, స్తానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలు

- విజయం సాధించిన 7,10,12,31,40 వార్డుల కార్పొరేటర్లు
- ఓటుహక్కు వినియోగించుకున్న 50 మంది కార్పొరేటర్లు
- 98.03 శాతం పోలింగ్ నమోదు
- ఎన్నికల నిర్వహణకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపిన కమిషనరు రామలింగేశ్వర్



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ఎంతో ఉత్కంఠగా సాగిన కర్నూలు నగర పాలక స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. వివాదాలకు అస్కారం ఇచ్చే చెల్లని ఓట్లకు తావులేకుండా ఎన్నికలకు ఒకరోజు ముందు కార్పొరేటర్లకు కమిషనరు అవగాహన కల్పించారు. ఫలితంగా ఒక్క ఓటు కూడ వృధాకాకపోవడం విశేషం. ఐదు స్థానాలకు గాను 10 మంది పోటీపడిన సంగతి తెలిసిందే. గురువారం ఉదయం 11 గంటలకు మొదలైన పోలింగ్ మధ్యాహ్నం 12.30 గంటలకే 98.03శాతం పోలింగ్ నమోదు అయింది. 51 మందికి గాను 50 మంది కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 27వ కార్పొరేటర్ పల్లె శారద విదేశాల్లో ఉండడం కారణంగా ఓటు వేయలేకపోయారు. మొట్టమొదటి సారి నిర్వహించిన ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లు వివాదాలు, అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా విజయవంతంగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి కమిషనరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులు రానున్న ఏడాది పాటు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఉండనున్నారు. నగర పాలక సాధారణ నిధులకు సంబంధించి రూ.10లక్షల నుండి రూ.50 లక్షల అభివృద్ధి పనులకు వీరి అమోదం తప్పనిసరి. గత మూడు సంవత్సరాలుగా ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. తొలిసారి ఈ ఏడాది ఎన్నికలు జరగతుండడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. దీంతో గురువారం ఉత్కంఠకు తెరపడింది. గెలుపొందిన అభ్యర్థులు – పోలైన ఓట్లు: విక్రసింహారెడ్డి ఎం. (40వ వార్డు)–31, క్రాంతికుమార్ అన్నెపోగు (12వ వార్డు) 29, జుబైర్ అహ్మద్ పి (7వ వార్డు) 29, చిట్టెమ్మ మిద్దె (31 వార్డు) 28, యూనుస్ బాష షేక్ (10వ వార్డు) 27 ఓట్లతో గెలుపొందారు.

# శ్రీశైల మల్లన్న దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**: కృష్ణమ్మ తల్లికి శ్రీశైలం రిజర్వయర్ వద్ద జలహారతీ**

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు01,ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను గురువారంనాడు ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దర్శించుకున్నారు. ముందుగా ఆయన సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండ్‌కు 10.37 గంటలకు చేరుకున్నారు. అక్కడ ముఖ్యమంత్రికి నంధ్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,జెసి విష్ణుచరన్,రాష్ట్ర న్యాయ,మైనార్టి సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,రోడ్లు భవనాలు,మౌలిక సదుపాయాలు, పెట్టుబడులుశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, జలవనరులశాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, విధ్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌రెడ్డి,శ్రీశైలం ఎమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి,నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి,డోన్ ఎమ్మేల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్‌రెడ్డి,నందికోట్కూరు ఎమ్మేల్యే గిత్తా జయసూర్య,ఆళ్లగడ్డ ఎమ్మేల్యే భూమా అఖిలప్రియ, పాణ్యం ఎమ్మేల్యే గౌరుచరితరెడ్డి, డిఐజి కె.ప్రవిణ్‌కుమార్,జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా తదితరులు పుష్పగుచ్చాలతో సాదర స్వాగతం పలికారు.అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్డు మార్గంలో శ్రీశైలం మల్లన్న ధర్శనార్ధం ఆలయం వద్దకు 11.20 గంటలకు చేరుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద దేవదాయశాఖ కమీషనర్ సత్యనారాయణా, ఆలయ ఈఓ డి.పెద్దిరాజు, అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆలయంలోకి తోడుకోని వెళ్లారు.ఈక్రమంలోనే ఆలయంలోని ప్రథమంగా రత్నగర్భగణపతిని దర్శించున్నారు. తదుపరి శ్రీశైలం భ్రమరాంబా,మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకులు, వేదపండింతులు వేదాశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేసారు. తదుపరి దేవదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.ఆలయ దర్శనానంతరం ఆలయం బయట ఎంపి వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి దాదాపు రూ.12 కోట్ల ఖర్చుతో శ్రీస్వామిఅమ్మవార్లకు భహుకరించిన బంగారు రధాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు.అనంతరం అక్కడి నుండి శ్రీశైలం డ్యాం వద్దకు 12.30 గంటలకు చేరుకోని రాయలసీమ నీటిపారుదలకు సంబందించిన అన్ని ప్రాజెక్టుల ముఖచిత్ర మ్యాప్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు.సాగునీటి ప్రాజెక్టుల వివరాలను డ్యాం ఎస్.ఈ శ్రీరామ చంద్రమూర్తి ముఖ్యమంత్రికి నివేదించారు.ప్రాజెక్టు పరిశీలన అనంతరం కృష్ణ నదికి జలహారతిని ఇచ్చి కృష్ణమ్మకు చీరే,రవిక, గాజులు, కుంకుమ,పూలు, నీటిలోకి వాయనం అందించారు. శ్రీశైలం డ్యాం నుండి బయలుదేరి సుండిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకోని మన నీరు,మన సంపద అనే కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.నీరు మన సంపద నీరు ఉంటే సంపద సృష్టించేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు.రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరందించి పళ్లతోటలు,ఉధ్యానపండలు బాగా పండించాలన్నారు.రాయలసీమను రతనాల సీమగా చేస్తాం అని వ్యాఖ్యనించారు. రాయలసీమలో పెద్ద ఎత్తున వ్యవసాయ ఆధార పరిశ్రమలు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రావాడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందుకు అవసరమైన ఇన్ఫ్రాస్రేక్చర్ అబివృద్ది చేస్తామని చెప్పారు.సిద్దేశ్వరం వద్ద ఐకానిక్ హైవే బ్రిడ్జితో పాటు రిజర్వయర్‌గా కూడా చేయాడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.ప్రజావేదిక ముగింపు అనంతరం ముఖ్యమంత్రి తిరిగి సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకోని తిరుగు ప్రయాణం అయ్యారు.







# జిల్లాలో 2,43,337 పింఛనుదార్లకు రూ.103.54 కోట్ల పంపిణి

- ప్రతి గంటకు పెన్షన్ పంపిణి వివరాలు తెలియజేయండి
- తొలిరోజే వందశాతం పెన్షన్‌లను పంపిణి చేయాలి
- జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా

**కర్నూలు, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,43,337 వివిధ రకాల పెన్షన్ అబ్దిదారులకు రూ.103.54 కోట్ల రూపాయలు పంపిణి చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టరు పి రంజింత్ బాషా పేర్కొన్నారు. గురువారం ఉదయం 6 గంటలకే కలెక్టరు కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామానికి చేరుకొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులైన మస్తాన్, బి లక్ష్మీదేవి, వరలక్ష్మీలకు వితంతు పెన్షన్, రామాంజనేయులకు వృద్దాప్య పెన్షన్లను వారి ఇంటివద్దకే వెళ్లి కలెక్టరు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉదయం 6 గంటలకే పెన్షన్ పంపిణి ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. తొలిరోజు వందశాతం పెన్షన్లు పంపిణి చేయాలని ఒకటి, అరా మిగిలిపోతే రెండవరోజు కల్లా పూర్తిస్థాయిలో పింఛన్ల పంపిణి పూర్తికావాలని డిఆర్‌డిఏ పిడిని కలెక్టరు అదేశించారు. అదేవిధంగా పెన్షన్ పంపిణి పురోగతికి సంబంధించి నివేదికలను గంట గంటకు పంపాలని డిఆర్‌డిఏ పిడిని కలెక్టరు అదేశించారు. చిన్నటేకూరు గ్రామంలో పెన్షన్ల పంపిణి తీరు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ పంపిణి చేసే సమయంలో సర్వర్‌సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అధికారులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. వచ్చే నెల నుండి పెన్షన్ పంపిణి చేసే ఒక్కరోజు ముందుగానే రూ.4 వేలను బండిల్‌గా చేసుకొని సిద్దంగా ఉంచుకుంటే పంపిణిలో అలస్యం ఉండదని కలెక్టరు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, డిఆర్‌డిఏ పిడి సలీంబాషా, కల్లూరు ఇంచార్జి ఎంపిడిఓ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ శివరామ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం భ్రమరాంభ మల్లికార్జున స్వామిన దర్శించుకున్న యంపి



**నంద్యాల.ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిది** నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి గురువారమ ఉదయము శ్రీశైలం భ్రమరాంభ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. గురువారము ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన సందర్భముగా యంపి ఉదయమే అక్కడకు చేరుకుని స్వామి వారిని దర్శించున్నారు. అమెను అలయం వేదపండితులు అశీర్వదించారు.

## రాజకీయ రంగు.. విద్యార్థులకు శాపం..!

- మద్యాహ్నం భోజనం లేక విద్యార్థులు ఇంటికి
- కూటమి గొడవను ఆపుతారా..?

**ఆదోని,ఆగస్టు 1,ప్రభాతవార్త:** విద్యార్థులకు మద్యాహ్న భోజనం అందించాల్సిన నిర్వాహకులు గొడవలతో విద్యార్థులకు భోజనం లేకుండ చేశారు. చిన్నారుల ఆకలి కేకలు కన్న వ్యక్తిగత విషయాలే ముఖ్యమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అయినప్పటికీ రాష్ట్రంలో ఎక్కడా లేని రాజకీయం ఆదోని నియోజకవర్గంలో నెలకొంది. కూటమి నాయకుల మద్య సమన్వయం లేక మర్యాదలు కోసం వెళుతూ విద్యార్థులకు శాపంగా మారుతున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తే శారీరకంగా దృఢంగా ఉంటారని తద్వారా విద్యార్థి అన్ని రంగాల్లో రాణిస్తాడన్న సంకల్పంతో ప్రభుత్వం మద్యాహ్న భోజన పథకంను తెచ్చింది. ప్రభుత్వ ఆలోచన విధానానికి విరుద్ధంగా రాజకీయ నాయకులు తమ స్వలాభం కోసం అడ్డదారులు వెతుకున్నారు. నిలువుదోపిడి చేసి ఆర్థికంగా బలోపేతం కావచ్చునన్న ఉద్దేశ్యంతో రాజకీయ ప్రమేయంతో ఏజెన్సీ దక్కించుకునేందుకు పోటీపడుతున్నారు. అధికారులు సైతం రాజకీయ నాయకుల చేతుల్లో బందీగా ఉంటూ నిశ్శబ్దంగా ఉంటున్నారు. వాస్తవానికి మద్యాహ్న భోజన ఏజెన్సీ పేర్లను స్థానిక ఎమ్మెల్యే,జిల్లా విద్యాధికారికి నివేదిక పంపితే వారు మండల విద్యాధికారికి తెలియజేయడం,అక్కడ నుండి ఆయా స్కూళ్లకు పేర్లు వెళ్లడం జరుగుతుంది. దీంతో సమస్య తలెత్తుతుంది. రాజకీయ నాయకుల గొడవల వలన పాఠశాలలో మద్యాహ్న భోజనం ఆగిపోతే హెచ్ఎంను భాద్యత చేస్తూ సస్పెండ్ చేసిన దాఖలాలు వున్నాయి. ఆదోని నియోజకవర్గం గణేకల్ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 506మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున ఆనరు. ఆగస్టు 1వ తేదీ నుండి ఏజెన్సీ నిర్వాహకులు కొత్త వారు వచ్చి భోజన ఏర్పాట్లు చూడాలి. అయితే ఒకే పాఠశాలకు టిడిపి, బిజెపి పార్టీల నుండి భోజనం చేసేందుకు రాగ కంగుతిన్న ప్రధానోపాధ్యాయుడు ఇబ్రహీం లెటర్ ఉన్న వారికే ప్రాధాన్యత ఉంటుందని తెలపడంతో ఇరు పార్టీల మద్య గొడవ మొదలైంది. ఇద్దరికీ సఖ్యత రాకపోవడంతో విద్యార్థులకు వంట చేయకుండ నిలుపుదల చేశారు. ప్రధానోపాధ్యాయుడు చేసేది లేక విద్యార్థులకు సమస్య లేకుండ మద్యాహ్న భోజనం వడ్డిస్తారో లేక ప్రజల తిరుగుబాటుతనం చూస్తారో వేచిచూడాలి.



# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు.. ఘన స్వాగతం పలికిన బిజ్జం సుబ్బారెడ్డి

## : శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఎన్డీఏ కూటమి ముందుకు

ఆత్మకూరు ఆగస్టు 1 ప్రభాతవార్త
శ్రీశైలం నియోజవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం శ్రీశైలం డ్యామును సందర్శించి జల హారతి కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తోపాటు బిజెపి పార్టీ శ్రీశైలం నియోజకవర్గం సీనియర్ నాయకులు బిజం సుబ్బారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హెలి ప్యాడ్ దగ్గర పూల పుష్పాలతో ఘనంగా స్వాగతం పలికారు రాష్ట్ర మంత్రులు జిల్లా ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ రాజకుమారి జిల్లా ఎస్పీ తో పటు అందరు కలిసి ఘనంగా ఆహ్వానం పలికారు సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బిజ్జ%శీ% సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోని సాధ్యమవుతుందని అన్నారు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో బిజెపి జనసేన టిడిపి పార్టీలు కలిసి నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తామని వివరించారు ముఖ్యంగా రైతన్నల



శ్రేయస్సు కోసం జలహారతి కార్యక్రమం ద్వారా రైతన్నలకు సాగునీరు అందించేందుకు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి రంగంలో దూసుకెళ్తుందని అన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం అందించే సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేయనున్నారని తెలిపారు శ్రీశైలంలోని నాగార్జునసాగర్ కు కృష్ణా జలాలు విడుదల చేసిన విషయం అందరికీ తెలిసిందే కృష్ణమ్మకు జల హారతి ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రావడంతో బిజెపి పార్టీ తరపున సీనియర్ నాయకుడిగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అవ్వా..తాతల కళ్లల్లో ఆనందం!..

**:-పండుగలా ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి..**
**:-పింఛన్ల పంపిణీతో ఆర్థిక భరోసా..**
**:-నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..**



కోసిగి, ఆగస్టు 1, ప్రభాతవార్త
పెరిగిన పింఛన్లు తమ చేతికి వస్తుండడంతో అవ్వా తాతల ముఖాల్లో ఆనందానికి హద్దులు లేకుండా పోయాయని, ఈ పింఛన్లపంపిణీతో ప్రతి ఒక్కరికి ఆర్థిక భరోసా కల్పించబడుతుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ మాధవరం రాఘవేంద్రరెడ్డి అన్నారు..గురువారం మండల కేంద్రమైన కోసిగిలో సామాజిక పింఛన్ల పంపిణి కార్యక్రమానికి రాఘవేంద్రరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని స్వయంగా లబ్దిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు అందించారు..ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు ముత్తారెడ్డి, పల్లెపాడురామిరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి తోవి రామకృష్ణ, వక్రాణి వెంకటేశ్వర్లులతో కలసి నియోజకవర్గ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి స్థానిక రామక్కమ్మ గుడి సమీపంలో, అలాగే శ్రీరామ కాలనీలోని పలువురు వృద్ధులకు, వికలాంగులకు రాఘవేంద్రరెడ్డి పింఛన్లను అందించారు.. పండుగలా సాగిన ఈ ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌ల పంపిణిలో సచివాలయాల సిబ్బందితో కలసి నాయకులు ఇంటింటికితిరుగుతూ వృద్ధులను పలకరిస్తూ, వారి క్షేమ సమాచారాలను అడుగుతూ ముందుకు సాగుతూ పింఛన ్లను పంపిణీ చేపట్టారు..అనంతరం రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గత ఎని ్నకల్లో ఇచ్చిన హామీమేరకు తాము ఎన్‌టిఆర్ భరోసా సామాజజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు..వృద్ధుల ఇళ్ల్లకు వెళ్లి అవ్వా తాతలకు రూ.3 వేల నుండి రూ. 4వేలకు పెంచుతూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఇవ్వడంతో వారి కళ్లలో ఆనందంనిండిపోయాయన్నారు..ముఖ్యంగా మమ్మల్ని చంద్రబాబు నాయుడు పెద్ద బిడ్డలా చూసుకుంటున్నారని ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రాజకీయాల్లో మాట తప్పని మహానేతగా గుర్తింపు తెచ్చుకున్నారని అవ్వతాతలు కొనియాడారు..రానున్న ఐదేళ్లలో చదువుకున్నప్రతి నిరుద్యోగికి ఉద్యోగాలు అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నాడన్నారు..పింఛన్ల పంపిణీ దాదాపు వంద శాతం పూర్తి చేసేలా అందరికి పింఛను ్ల అందేలా చూడాలని, సాంకేతిక సమస్యలు వస్తే రేపటికి వాయిదా వేయాలే కానీ నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అధికారులకు సూచించారు..ఈ కార్యక్రమంలో జ్ఞానేష్, సి.నర్సా రెడ్డి, బిజెపి రాముడు, అయ్యన్న, అరివిల్లి వీరేష్, పోతుల మధు,గ్యాలెం వీరేష్, ఖలందర్, గజ్జె ఈరన్న, కోసిగయ్య, బిందె వీరేష్, సొట్టయ్య, మూకన్న, కరీం, నూర్‌బాష, గౌస్, అమీర్, కోసిగి కూటమినాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

**పెద్దకడుబూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు యువరాజ్,సతీష్‌లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గత 30ఏళ్లుగా ఎస్‌సి వర్గీకరణ సాధించాలని చేస్తున్న పోరాటానికి నేటితో న్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీలైనంత త్వరగా సుప్రీం కోర్టు తీర్పును అమలు చేసి ఎస్‌సిలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని వారు డిమాండ్ చేశారు. వర్గీకరణతోనే ఉద్యోగాల్లో మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇందుకు కృషి చేసిన దేశ ప్రధాని నరేంద్రమోడీకి,సిఎం చంద్రబాబునాయుడుకి,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## 6గంటలకు 19ఎకరాలలో గుంటుక పాసి భళా అనిపించుకున్న వృషభాలు..!

**ఆదోని రూరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామానికి చెందిన బింగి పూజారి చంద్ర 6గంటలకు 19ఎకరాలు రెండు గుంటుకలు వేసి గుంటుక పాసి భళా అనిపించాయి. అదే గ్రామానికి చెందిన కుప్పలదొడ్డి ధర్మపాల్ కుమారులు తమ పొలంలో పత్తి సాగు చేశారు. పొలంలో కలుపు మొక్కలు పడడంతో గ్రామానికి చెందిన బింగి పూజారి చంద్ర ఎద్దులతో గుంటుక పాశారు. గురువారం వేకువజామున 5గంటలకే మొదలు పెట్టి 11గంటలకు 19ఎకరాల్లో గుంటుక పాసి పూర్తి చేశారు. 6గంటలకు 19ఎకరాలు గుంటుక పాసిన ఎద్దులను,ఎద్దుల యజమానిని పలువురు అభినందించారు. ఈ కార్య క్రమంలో రైతులు సిద్ధు,అయ్యన్న,కపటి చిన్నరంగస్వామి,గర్జప్ప, సంపు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు అవ్వ,తాతలకు గొప్పవరం

**తుగ్గలి,ఆగస్టు 1,ప్రభాతవార్త**
ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు అవ్వ,తాతలకు గొప్పవరం అని టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు,మాజీ సర్పంచ్ మసాల శీను,జనసేన నాయకుడు రాజేష్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని పెండేకల్ ఆర్‌ఎస్ గ్రామంలో పెన్షన్‌దారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వృద్ధులు,దివ్యాంగులకు పెన్షన్ మొత్తాన్ని అధికంగా పెంచి ఆసరగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మోసం చేసిందని వెయ్యిరూపాయల పెన్షన్ ఇచ్చేందుకు ఐదేళ్ల కాలం పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం వృద్దులు,వితంతు,దివ్యాంగులకు పెన్షన్లను పెంచి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి,అగ్రికల్చర్ అసిస్టెంట్ రవికుమార్,విలేజ్ సర్వేయర్ శివుడు నాయక్,జనసేన నాయకులు అల్తాఫ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారించాలని వినతి పత్రం

**నందికొట్కూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** పట్టణ సమీపంలో వెలసిన జగనన్న కాలనీలో అనేక సమస్యలు తిష్టవేశాయని వాటిని వెంటనే పరిష్కారించాలని సి.పి.యం.జిల్లా కార్యవర్గ వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరరావు, పి.పక్కీర్‌సాహెబ్, డి.వై.యఫ్.ఐ.అధ్యక్షులు దూదేకుల బాబు డిమాండ్ చేశారు. గురువారం పట్టణ మున్సిపల్ కమీషనర్ అనుపమ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు కాలనీలో దాదాపు వంద కుటుంబాలు నివస్తున్నాయని గత ప్రభుత్వం ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదని ఇప్పటికైన పాలకులు, అధికారులు స్పందించి వెంటనే జగనన్న కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జావీద్, షబ్బీర్, డి.గోకారి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం

**తుగ్గలి,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ఎస్‌సి ఉమ్మడి రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ గురువారం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడు నేతృత్వంలో ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1నిష్పత్తిలో తీర్పు వెలువరించడం పట్ల ఎమ్మార్పీఎస్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు ఇతర కులాలు 30ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించిందన్నారు. వర్గీకరణ పోరాటం సుదీర్ఘమైనదని ఎన్నో ప్రాణత్యాగాలు జరిగాయన్నారు. మాదిగలు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతూ ఆత్మహత్యకి పాల్పడితే అప్పటి ప్రభుత్వం కనీసం వాళ్లను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పుతో మాదిగల చిరకాల వాంచ నెరవేరిందన్నారు. ఇందుకు సహకరించిన పెద్దలకు,న్యాయవాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌సి,ఎస్‌టి రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉంటుందని సుప్రీం కోర్టు తీర్పుతో రిజర్వేషన్ల ఉపవర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు.

## ముద్దాయిని గుర్తించి అదుపులోకి తీసుకున్నాం

**ఆదోని రూరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త :**
గత నెల 28న రాత్రి మండల పరిధిలోని పెద్దపెండేకల్లు గ్రామానికి వెళ్లే దారిలో మూడురాళ్ల గుట్ల కొండ దగ్గరలో పెద్దపెండేకల్లు గ్రామానికి చెందిన ఉప్పర జయమ్మను అదే గ్రామానికి చెందిన బోయ తలారి నరసింహులు అనే వ్యక్తి బలవంతం చేయబోయాడని బోయ జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముద్దాయిని గుర్తించి అతని కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు డిఎస్‌పి శివనారాయణస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసు దర్యాప్తులో భాగంగా రూరల్ సిఐ నిరంజన్‌రెడ్డిని దర్యాప్తు అధికారిగా నియమించామని అందులో భాగంగా సిఐ నేర స్థలాన్ని పరిశీలించి అక్కడ లభించిన ఆధారాలను,సాక్ష్యాలను విచారించి ముద్దాయిని గుర్తించి అతని కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిఐ నిరంజన్‌రెడ్డి ఆయన సిబ్బంది ఎస్‌ఐ శ్రీనివాసులు,సిబ్బంది ,పంచాయతీదారులతో కలిసి దర్యాప్తులో భాగంగా గురువారం సాంబగల్లు గ్రామ పొలాలలో ఉన్న చాతర్ల ఆంజనేయస్వామి గుడి వెనుక ముద్దాయి బోయ తలారి నరసింహులును అదుపులోకి తీసుకుని విచారించి అరెస్టు చేసినట్లు తెలిపారు. నేరానికి ఉపయోగించిన ఏపి21బిజె 7820పల్సర్ బైక్‌ను పంచాయతీదారుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయిని రిమాండ్ నిమిత్తం ఆదోని ఫస్ట్‌క్లాస్ ఎడిఐఎల్ జెఎఫ్‌సిఎం కోర్టుకు హాజరు పరిచామన్నారు. ఈ కేసులో నేరం జరిగినప్పుడు ముద్దాయికి వచ్చిన కాల్ డీటైల్స్‌కి సంబంధించి విచారణ కొనసాగిస్తున్నామన్నారు.

## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.



**ఆత్మకూరు ఆగస్టు1 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి భాష పోగుల దరగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మదనపల్లి బుజ్జి, జిల్లా నాయకులు నాగశేషులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య లు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఏడుగురు జడ్జిలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించిందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును పేదవర్గాలకు అండగా నిలబడడం కోసం ఇచ్చిన తీర్పుగా భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. "న్యాయం వైపు సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళు ్లగా మొక్కవోని దీక్షతో ఎమ్మార్పీస్ పోరాటం చేస్తోందని,జాతిని గెలిపించడం కోసం జరిగిన పోరాటంలో ఎంతో మంది ఎమ్మార్పీస్ ఉద్యమకారులు అమరులయ్యారని పేర్కొన్నారు.ఎంతో మంది స్వార్థపరులు అడ్డుపడినా న్యాయాన్ని గెలిపించడం కోసం జరిగిన పోరాటంలో సమాజం యావత్తు మావైపు నిలబడిందని అన్నారు.ఎమ్మార్పీఎస్ కు అండగా నిలబడ్డ అన్నివర్గాల పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. మాకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి, రఘునంద్ రావు, ఈటల రాజేందర్ ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేస్తారని, ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు వల్లే మాకు న్యాయం జరిగిందని గుర్తు చేశారు.ప్రస్తుతంచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండడం వల్ల ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెస్పీ నాయకులు వి. నాగేంద్ర, బాలరాజు, దేవ సహాయం, ఎస్.రామారావు, మిద్దెల వరదరాజులు, లక్ష్మీనారాయణ, శివ రాముడు, సి.నాని, ఎన్. శ్యాము, రంగస్వామి, పుల్లయ్య, రమేష్, బాలు, ఇమ్మానియేల్, భాస్కర్, సుబ్బయ్య, లాయర్ బతుకులయ్య, లింగస్వామి లు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చెడు అలవాట్లు, వ్యవసనాలకు బానికసలు కావద్దు

**: నియోజకవర్గానికి సిల్క్‌డివలప్‌మెంటు కోర్సు సాదిస్తాం**
**కోవెలకుంట్ల, ఆగస్టు 1,ప్రభాతవార్త**
జీవితములో విద్యార్థి దశ చాలా విలువైనదని దానిలో తప్పడగుడు వేస్తే జీవితము అందకారము అవుతుందని రాష్ట్ర రోడ్డు భవనాలు, మౌళికవసతులు, పెట్బుడుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి సతీమణి, బిసి ఇందరమ్మ కోరారు. గురువారము కోవెలకుంట్ల పట్టణంలోని ప్రభుత్వం జూనియర్ కాలేజిలోవిద్యార్థినీ విద్యార్థులకరు పాఠ్యపుస్తకాలు, నోట్సులు ఉచితంగా అందించారు. ఈసందర్భ ముగా ప్రిన్సు పాల్‌రమాదేవి అధ్యక్షతన ఏర్పాట్లు చేసిన సమావేశములో అమె మాట్లాడుతూ ఇక ్కడున్న వారందరూ చాలా వరకు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులే అందుకు మీరు చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి మంచి మార్గంలో నడిస్తే జీవితము ఉన్న శిఖరాలనుఅదిరోహిస్తారని చెప్పారు. ముఖ్యంగా మీరు తల్లిదండ్రుడు మీపై పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయవద్దని చెప్పారు.అలాగే బనగానపల్లె నియోజక వర్గంనకు స్కిల్ డెవలప్‌మెంటు కోర్సు ఖచ్చితంగా సాదించి ఇక్కడి విద్యార్థులకు ఉపాది అవకాశాలు చూపిస్తామన్నారు. అలాగే ఇక్కడకు ఇంజనీరింగు కాలేజిని కూడా రప్పించేందుకు శ్రమిస్తున్నామని చెప్పారు.అలాగే బాలికలు వారి ప్రాణ రక్షణ కోసమైన కరాటె నేర్చుకోవాలని చెప్పారు. మాజీ యంపిపి బివిప్రసాదరెడ్డి పెద్దపక్కిరారెడ్డి, యంఈఓలు వెంకటరామిరెడ్డి, ప్రదానోపాద్యాయులు రాజయ్య, ప్రగతిపబ్లిక్ స్కూలు కరస్పాడెంట్ యస్ఎ గఫూర్, గద్దం అమరనాదరెడ్డి టౌన్ అధ్యక్షులు పెనుగొండ రాజశేఖరు, కరిమద్దెల మురళీ, గుండయ్య,శ్రీకాంత్,కుళాయి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేస్తున్న గుత్తేదారునిపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు రూరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త :**



కర్నూలు నుండి అమరావతి వరకు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేస్తున్న గుత్తేదారినిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర ్శ వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,జిల్లా నాయకులు రాధాకృష్ణ,రాధాకృష్ణ నారాయణలు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం హంద్రీనీవా కాలువలో వేసిన మట్టిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే కాంట్రాక్టర్ తన అధికార పలుకుబడిని ఉపయోగించుకుని ఇరిగేషన్ అధికారులకు చెప్పకుండానే కాల్వలో మట్టిని వేయడం,ఉన్న పాత బ్రిడ్జిని కూల్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. గత వారంరోజుల నుండి అన్ని పత్రికల్లో మీడియాలో కథనాల రూపంలో వచ్చిన తర్వాత నేడు హడావుడిగా మట్టిని తొలగించే కార్యక్రమం చేపట్టారన్నారు. ఒకవైపు కృష్ణ,తుంగభద్ర నదులు పొంగిపొర్లి లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో వృధాగా పోతుంటే వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న అనంతపుర సత్యసాయి కర్నూలు జిల్లా రైతాంగం గోడు వినే నాథుడే లేడని విమర్శించారు. వృధాగా పోతున్న నీటిని జిల్లాలోని అన్ని చెరువులను నింపడానికి అవకాశం ఉన్నా,అనంతపురం ప్రాంతానికి నీరు అందించే అవకాశం ఉన్నా హంద్రీనీవాకు నీరు వదలకుండ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం కాలువలో వేసిన పైపులు అంత నాణ్యత లేకుండా హడావిడిగా వేస్తున్నారని,ఒకవైపు రైతులు హైవే కొరకు భూములు కోట్లు పలుకుతున్నప్పటికీ కారుచౌకగా ఇచ్చినా రైతులకు ప్రయోజనం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని హంద్రీనీవా కాలువకు అన్ని పైపులు ఆన్‌చేసి నీరు వదలాలన్నారు. అలాగే నేషనల్ హైవే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రాఘవేంద్ర,మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం..!

**:- మందకృష్ణ మాదిగ కృషి వల్లే వర్గీకరణకు అడుగులు**
**:- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ**

**ఆలూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ అన్నారు. గురువారం పట్టణంలోని బస్టాండ్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి రిజర్వేషన్లు,వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ దాఖలు చేసిన పిటిషన్లు విచారించి వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎస్‌సి,ఎస్‌టిలలో వెనుకబడిన కులాలకు న్యాయం జరుగుతుందని మందకృష్ణ మాదిగ 28సం॥ల పోరాటం ఫలితమేనన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల గ్రామాల్లోని దళిత నాయకులు,యువత పోరాటం వృధా కాలేదన్నారు. ఏపి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ అమలు చేసేలా ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు. అనంతరం బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలుక అధ్యక్షులు సుధాకర్,ఆలూరు మండల నాయకులు అత్తిబెళగల్ మల్లయ్య,శేఖర్,అంజి,హాలహర్వి నాయకులు కిషోర్,గంగాధర్,మల్లి,చిప్పగిరి నాయకులు నెట్టికంటయ్య తదితరులు పాల్గొన్నారు.



## రెండవ విడత ఫింఛన్ల పండుగ విజయవంతం

**కోడుమూరు,ఆగస్టు 1, ప్రభాతవార్త :**
కోడుమూరు మండలంలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన రెండవ విడత ఫింఛన్ల పండుగ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలల్లో తెలుగు తమ్ముళ్లు అధికారులతో కలిసి వృద్ధులు,వంటరి మహిళలకు,వితంతువుల ఇళ్లకు వెళ్లి ఫించన్లను అందజేశారు. కోడుమూరు పట్టణంలో ఉన్న 20వ వార్డుల్లల్లోతెలుగు తమ్ముళ్లు ఫించన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు ఎల్లప్ప,నారాయణ,కొండయ్య, టీడీపీ శ్రేణులు కె.యి మల్లికార్జునగౌడ్, ఇ.రవీంద్రగౌడ్,బలరామ్,బడెసాగౌడ్,లింగం బాలక్రిష్ణయ్య,గోపాల నాయుడు,హనుమంతప్ప, చంద్రన్న,నారాయణరావు,మండలంలోని పులుకుర్తి గ్రామంలో టీడీపీ నాయకులు నాగేష్, అమడగుంట్ల,లద్దగిరి గ్రామాల్లో మాదన్న,పట్టె మద్దు,చిల్లబండ భాష తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

**- తెదేపా సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి**

**హొళగుంద,ఆగస్టు 1,ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెదేపా సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి అన్నారు. గురువారం మండల కేంద్రమైన హొళగుందలో టిడిపి మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొని అధికారులతో కలిసి లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. వితంతు,వృద్ధులు,వికలాంగులు పెన్షన్లను పెంచి 1వ తేదీన వేకువజామునే ఇంటి గడప వద్దకే పెన్షన్ అందచేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ముందు సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాం,తోక వెంకటేష్,సాయిభేష్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీడ్స్ డీలర్లకు దడ పుట్టిస్తున్న వ్యవసాయ అధికారులు

**కోడుమూరు,ఆగస్టు 1, ప్రభాతవార్త :**
కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో ఉండే సీడ్స్,పెస్టిసైడ్స్,ఎరువుల దుఖాణాల డీలర్లకు వ్యవసాయ అధికారులు దడపుట్టిస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే విత్తనాలను,క్రిమీ సంహారక మందులు,నాణ్యతకూడిన ఎరువులనే విక్రయించాలని స్థానిక వ్యవసాయ అధికారులు తీవ్ర స్థాయిలో హెచ్చరిస్తున్నారు. వీటిపై అధికారులు ప్రత్యే నిఘా ఉంచడంతో ఇక్కడి డీలర్లు హడలిపోతున్నారు. ఎప్పుడు ఏ క్షణాన దుఖాణాల తనీఖీలకు వస్తారో, వారి తనిఖీల్లో ఏమి దొరుకుతుందోనని వణికిపోతున్నారు. ప్రతి దుఖాణాల్లో ప్రభుత్వం గుర్తించిన విత్తనాలు, మందులు,ఎరువులనే విర్రయించాలని,సరుకు కొన్న వాటికి తప్పని సరిగా బిల్లులు అందజేయాలని డీలర్లను ఆదేశించారు. ఇందులో భాగమే ఇప్పటికే పలుదఫాలుగా స్థానిక విత్తనాల డీలర్ల దుఖాణాలను తనీఖీ చేస్తున్నా ఇక్కడ ఉన్న డీలర్ల మోసాలు జరుగుతునే ఉన్నాయి. ఇందులో భాగమే స్థానిక శ్రీ రాఘవేంద్ర విత్తన డీలర్ దుఖాణంలో మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ తనీఖీ చేశారు. ఈ తనిఖీలో ప్రభుత్వ అనుమతి లేని వాటి నమూనాలను మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ పరీక్షా కేంద్రాలకు పంపించారు. మొత్తం మీద వ్యవసాయ అధికారుల వరస తీనిఖీలతో డీలర్లకు బెదిరిపోతున్నారు.

## మా నాయకుడు చెప్పాడంటే చేస్తాడు అంతే-గడ్డం



**కోవెలకుంట్ల, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మా నాయుడు తెలుగు దేశం పార్టి జాతాయ పార్టి అధ్యక్షులు ముఖ్యమంత్రి అయిన నారాయంద్రబాబునాయుడు చెప్పాడంటే చేస్తాడు అంతేని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి అన్నారు.గురవారము రూ 4000పించనులను సచివాలయ సిబ్బందితో కలిపి పించనులను అంద చేశారు. ఈసందర్భముగాఆ యన మాట్లాడుతూ మా ముఖ్యమంత్రి ఏదైన చెప్పాడంటే దానిని ఖచి ్చతంగా చేస్తాడని చెప్పారు. ఎన్నికల మ్యాన్‌ఫెస్టోలో చేర్చిన విదముగా ప్రతి నెల ఇంటి వద్దనే ఉదయం 6గంటలకే రూ 4000పించను అందిస్తామని చెప్పారు. అది అచరలో పెట్టారని చెప్పారు.ఇవే కాదు సూపర్ సిక్సు ్స పథకాలు అన్ని అమలు చేస్తామని చెప్పారు.

## మార్కెట్‌యాడు సెక్రటరీ మురళీదరరెడ్డి పదవీ విరమణ సన్మానం



**కోవెలకుంట్ల, అగస్టు 1,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మార్కెట్‌యార్డులో డిప్‌టేషన్ మీద పని చేస్తున్న మరళీ దరరెడ్డి పదవీ విమరణ చేయడముతో అయన ఘనంగా సన్మానించారు. ఈ మారె ్కట్ యాడులో చిన్న ఉద్యోగిగా చేరి అంచలంచెలుగా ఎదిగి గ్రేడ్ వన్ సెక్రటరీగా కూడా పని చేశారు.ఈయన కోవెలకుంట్ల మార్కెట్ యాడులో పని చేస్తు గ్రేడ్‌వన్ సెక్రటరీగా పదోన్నతి లబించడముతో ఎమ్మెగనూరుకు బదలీ చేశారు అయితే డిప్‌టేషన్ మీద ఇక్కడ పని చేయడము జరిగింది. అయితే పదవీవిరమణ మాత్రము అక్కడే చేశారు. ఈయన కాలంలో కోవెలకుంట్ల మార్కెట్‌యాడు చాలా అబివృద్ధి చెందినది వ్యక్తలు అన్నారు.

## బిసిజి టీకా కార్యక్రమం వేగవంతం చేయాలి

**అవుకు, ఆగస్టు 1, ప్రభాతవార్తః** అవుకు మండలంలోని ఉప్పలపాడు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉన్న అవుకు-1 సచివాలయం నందు జరుగుతున్న బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర టిబి పర్యవేక్షకులు డా.శశికాంత్ గురువారం పరిశీలించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి టీకాలు అందించాలని టీకా కార్యక్రమాన్ని ఉధృతంగా ప్రచారం చేసి విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే కార్యక్రమం యొక్క రిజిష్టర్‌లను పరిశీలించి కార్య క్రమాన్ని వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో 63శాతం టిబి బిసిజి టికా వేశారని మిగిలిన వారికి కూడ టికా అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో టికా వేసే పద్దతిని కూడ ఆయన పరిశీలించారు. ప్రతిఒక్కరు క్షయవ్యాధి నివారణకు తోడ్పడాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఉప్పలపాడు వైద్యాధికారి వినోద్‌కుమార్, జి యమున, నవీన్, పిహెచ్‌ఎన్ మల్లేశ్వరీ, సూపర్‌వైజర్లు వేణుగోపాల్, రాజు, దానమ ్మ, వరలక్ష్మీ, ఎఎన్‌ఎం వెంకటేశ్వరమ్మ, సిహెచ్‌ఓ సల్మాన్ అశావర్కర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**- సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి**

**పెద్దకడుబూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు గురువారం బోరు వేయించడం జరిగిందన్నారు. గ్రామంలో అన్ని కాలనీల్లో నీటి సమస్య రాకుండ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే వర్షాకాలం కావడంతో డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. పైప్‌లైన్‌లు లీకేజీ కాకుండ జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని గ్రామంలో ఎవరికైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజలు రోగాల బారిన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ ఇంటి చుట్టూ చెత్త,మురికినీరు నిల్వ ఉండకుండ చూసుకోవాలన్నారు.

## 30ఏళ్ల పోరాటంలో..ధర్మమే గెలిచింది..!

**తుగ్గలి,ఆగస్టు 1,ప్రభాతవార్త**
ఎన్నటికైనా ధర్మం గెలుస్తుందని నిరూపితమైందని,ఏపిలో సుప్రీంకోర్టు తీర్పును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ, సామాజిక న్యాయం కోసం ఇదుముడి గ్రామం నుండి మాదిగ దండోర ఉద్యమ జెండాను ఈసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఎత్తడం జరిగిందన్నారు. ఆయన బాటలోనే దళితులు 30ఏళ్ల నుంచి పోరాటం చేస్తూ ఎన్ని కష్టాలు ఎదురైనా అంకితభావంతో జాతి కోసం పోరాడి ఎంతోమంది దళితులు అసువులు బాసారన్నారు. వర్గీకరణ పోరాటాన్ని నీరుగార్చేందుకు ఎంతోమంది ప్రయత్నించారని ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు చేశారని అన్నారు. అయితే 30ఏళ్లుగా సాగిన ఈ ఉద్యమం సుప్రీం కోర్టులో న్యాయం గెలిచిందన్నారు. వర్గీకరణకు తీర్పు ఇచ్చి న్యాయాన్ని ధర్మాన్ని బ్రతికించడం కోసం దళితుల వైపు నిలబడ్డ పెద్దలకు,న్యాయమూర్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పులికొండ మాదిగ,జిల్లా నాయకులు నరసింహులు మాదిగ,రంగస్వామి మాదిగ,ముత్యాల ఈశ్వరయ్య మాదిగతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మండలంలో 97.69 శాతం పింఛన్ పంపిణి

**కొత్తపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్తః** మండలంలో ఆగష్టు నెల సామాజిక పింఛన్ పంపిణి అన్ని గ్రామాల్లో గురువారం ప్రారంభం అయింది. ఈపంపిణి మండలంలో 97.69 శాతం పూర్తి అయిందని ఎంపీడీఓ జవహర్ బాబు తెలిపారు. మండలంలో మొత్తం 4248 మంది వివిధ రకాల పింఛన్ లబ్దిదారులుండగా 4150 మంది లబ్దిదారులకు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పంపిణి చేయడంతో 97.69 శాతం పంపిణి పూర్తి అయిందన్నారు. ఇంకా 98 మంది లబ్దిదారులు మిగిలి ఉన్నారని వారికి కూడ పంపిణి చేస్తామన్నారు.

## పాఠశాల అభివృద్ధికి రూ.10 వేలు విరాళం

**నందికొట్కూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** పట్టణంలోని సంతగేటు ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కొరకు తనవంతుగా స్వర్ణమెడికల్ అధినేత లక్ష్మయ్య రూ.10 వేలు నగదును ప్రధానోపాధ్యాయులు నారాయణస్వామికి అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఎంతో మందికి విద్యాబుద్దులు అంధించే పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని నా సహాయకారాలు అంధిస్తానని ఆయన తెలిపారు. పాఠశశాల తనువున సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదిగల అకాంక్ష ఎస్సీల వర్గీకరణ

### - 30 సంవత్సరాల ఉద్యమ ఫలితమే వర్గీకరణ

**అవుకు, ఆగష్టు 1, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని ఎస్సీ కాలనీలో గురువారం సు ప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఎమ్మార్పీ ఎస్ నాయకుల సమక్షంలో మాదిగలు సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి మందకృష్ణ మాదిగకు మరియు ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, దండోర ఉద్యమం మొదలుకొని 30 సంవత్సరాలు కావస్తున్నా మాదిగ అభివృద్ధి కోసం విద్య, రాజకీయం అన్ని రంగాల్లో మాదిగలు ఎదగాలని జాతికోసం ఎంతో మంది మాదిగలు ప్రాణత్యాగం చేయడం జరిగిందని 1998లో ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ హైదరాబాద్‌లో అమరణ నిరాహారదీక్షలో కూర్చొవడం జరిగిందని ఆయన తెలిపారు. 30 సంవత్సరాల దండోర ఉద్యమంలో ఎంతో మంది జైలుకు వెళ్లడం జరిగిందని దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మాదిగలకు హామి ఇవ్వడం వల్ల ఈరోజు ఢిల్లీలో సుప్రీంకోర్టు 7 మంది జడ్జిల న్యాయమూర్తుల ద్వారా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పురావడం జరిగిందని వారు తెలిపారు. ఈసందర్భంగా దేశప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. సాత్రి బాలరాజు, ఎస్ మద్దిలేటి, నిచ్చెనమెట్ల మద్దిలేటి, జి బలరాముడు, టిపి మద్దిలేటి, శశికుమార్, బాలకృష్ణ, విజయకృష్ణ, శ్రీకాంత్, ఓబులేసు మరియు మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఉర్దూ కళాశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం

### - ఈఈ బాలజోజప్ప

**నంద్యాల టెక్కె, 01 ఆగష్టు, ప్రభాతవార్త:** నంద్యాల శివారు ప్రాంతంలో నిర్మిస్తున్న సద్భావన భవనం, ప్రభుత్వ ఉర్దూ కళాశాల భవనాల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తామని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.బాల జోజప్ప తెలిపారు. గురువారం ఆల్‌మేవా జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా పీఎంజేవీకే భవన సముదాయాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ ఈఈ బాలజోజప్పను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ పీఎంజేవీకే పథకం కింద సద్భావన భవనం, ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణాలకు అనుమతి మంజూరు అయినట్లు తెలిపారు. సద్భావన భవన నిర్మాణానికి రూ.1.40కోట్లు, కళాశాల నిర్మాణానికి రూ.2కోట్ల మేర పనులకు సంబంధించి టెండర్లను పిలవడం జరిగిందని పనులు వెంటనే ప్రారంభించాలని సదరు కాంట్రాక్టరుకు నోటీసులు ఇచ్చినట్లు ఈఈ బాలజోజప్ప వివరించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణిలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణిలో కర్నూలు జిల్లా 98.03 శాతంతో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. కర్నూలు జిల్లాలో మొత్తం 2,43,337 పెన్షన్లు ఉండగా అందులో 2,38,540 పింఛన్లను గురువారం పంపిణి చేయడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న పింఛన్లు కూడ రేపటిలోపు పంపిణి పూర్తిచేసి 100 శాతం పురోగతిని సాధించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది.

## తల్లిపాలే బిడ్డలకు శ్రేష్టం

**కొత్తపల్లి, ఆగష్టు 1, ప్రభాతవార్త:** తల్లిపాలే బిడ్డలకు శ్రేష్టమని తల్లిపాలతో బిడ్డలకు రోగ నిరోధకశక్తి పెరుగుతుందని ప్రతి బిడ్డలకు తప్పకుండా పాలను పట్టాలని వైద్యురాలు దీపా నాగవేణి అన్నారు. గురువారం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని దుద్యాల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-5లో తల్లిపాల అవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే చిన్నారులకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరిగి రోగాలబారీన పడకుండా ఉంటారన్నారు. రోగాలబారీన పడిన కూడ త్వరగా కోలుకుంటారన్నారు. అదేవిధంగా గ్రామాల్లో వాంతులు, వీరేచనాలు, జ్వరం, ఇతర వ్యాధులు ఉంటే వెంటనే అటువంటి వారు వైద్యులను సంప్రదించాలన్నారు. కాచిన నీటిని తాగాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడ ఎప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ బాలకృష్ణయ్య, వైద్య ఆరోగ్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అవ్వతాతల ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు...

- ప్రతిఒక్కరికీ మొదటిరోజే అందేలా చూసే బాధ్యత అధికారులదే
- టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య

**కౌతాళంరూరల్, ఆగస్టు01, ప్రభాతవార్త;** అవ్వతాతల ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుతున్నాయని, ప్రతిఒక్కరికీ మొదటిరోజే అందేలా చూసే బాధ్యత అధికారులదేనని టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కౌతాళం, ఎరిగేరి గ్రామాల్లో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉలిగయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతినెలా విజయవంతంగా మొదటి రెండు రోజుల్లోనే పింఛన్ల పంపిణీ వంద శాతం పూర్తి అవుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇంటి వద్దకే పింఛన్ అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమం సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. పెంచిన పింఛన్లతో అన్నివర్గాల వారు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ సీనియర్ నాయకులు రామలింగన్న, బసవరాజు, కురువ వీరేష్, ముక్కన్న, చిరు, రామాంజనేయులు, గిరి, జనసేన నాయకులు రామాంజనేయులు, బద్రి, గురు, లింగేష్, శ్రీరామ్, నభి, సుంకప్ప, వీరేష్,డేవిడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మరణాలపై విచారణ

--వార్తకు స్పందన...

**వెల్దుర్తి,ఆగస్టు1,ప్రభాతవార్త :** పెరుగుతున్న గొర్రెల మరణాలు శీర్షికన వార్త ప్రచురణ జరిగిన విషయం తెలిసిందే.దీంతో జిల్లా అధికారులు స్పందించారు.గొర్రెల మరణాలపై గురువారం కర్నూలు డివిజన్ ఉపసంచాలకులు డా.వి.దుర్గప్రసన్నబాబు,ప్రాంతీయ పశువైద్యశాల సహాయసంచాలకులు డాక్టర్.పార్థసారథి,వెల్దుర్తి పశువైద్యాధికారి డాక్టర్.శాంతలతలు విచారణ చేపట్టారు.వెల్దుర్తి గ్రామంలోని గొర్రెల మందలను వారు సందర్శించి గొర్రెల పెంపకందారులతో మాట్లాడారు.వారికి తగు సూచనలు చేశారు.అనారోగ్యంతో ఉన్న జీవాలకు వైద్యం అందించి రక్తనమూనాలు సేకరించారు.బోయరాజు,లక్ష్మన్న, శ్రీనివాసులుకు చెందిన గొర్రెల రక్తనమూనాలు సేకరించి కర్నూలు ప్రయోగశాలకు వ్యాధి నిర్ధారణకై పంపారు.కొన్నిరోజుల కిందట చనిపోయిన గొర్రెలు ఎండలో ఎక్కువగా మేపడం వల్ల వ్యాధి తీవ్రతతో చనిపోవడం జరిగినట్లు అధికారులు గుర్తించామన్నారు.రోగాల బారిన గొర్రెలను వేరుగా ఉంచాలన్నారు. ఇంటి దగ్గర వాటికి రోజులు అరటిపండ్లు,బొప్పాయి,రాగిగంజి,మజ్జిగ త్రాపాలన్నారు.వైద్యులు సూచించిన మందులను త్రాపాలన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** నగరంలో చురుగ్గా సాగుతున్న అన్న క్యాంటీన్ పనులతో పాటు నేషనల్ క్లిన్ ఎయిర్ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు గురువారం కమిషనరు పివి రామలింగేశ్వర్ పరిశీలించారు. పాతబస్తీ, కలెక్టరేట్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, సెట్కూరు కార్యాలయం, పరిమళ నగర్‌లలో అన్న క్యాంటిన్ పనుల అధునికరణ పనులను పరిశీలించారు. ఆగష్టు 5 లోపు పనులుపూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు అదేశించారు. అలాగే బళ్లారి చౌరస్తా కూడలి నందు నేషనల్ క్లిన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్ క్యాంపు)కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు అన్ని పనులు వేగవంతం చేశామని నాలుగురోజుల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. రోడ్డు సేఫ్టి కమిటీ నిర్ణయం మేరకు ఎన్‌క్యాంపు కార్యక్రమం ద్వారా రూ.50 లక్షలతో బళ్లారి చౌరస్తా నందు హైదరాబాద్ కోడుమూరు మలుపు వద్ద ఐ ల్యాండ్ వెడల్పుతగ్గిస్తు ఫ్లైఓవర్ కింద గ్రీనరీ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఎంఈ షాకిర్ ఉసేన్, సంబంధిత డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## 20 లీటర్ల నాటుసారా స్వాధీనం

**గడివేముల, ఆగస్టు01, ప్రభాతవార్త;** మండలంలోని పులిమద్ది క్రాస్ రోడ్డు వద్ద నంద్యాల సెబ్ ఇన్‌స్పెక్టర్ జి.విశ్వనాథరెడ్డి, సిబ్బంది గురువారంనాడు వాహనాలు తనిఖీలు చేపట్టారు. బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లి తండా గ్రామానికి చెందిన భాస్కర్‌నాయక్ అనే వ్యక్తి వద్ద నుంచి 20 లీటర్ల నాటుసారాని, ద్విచక్ర వాహనం సీజ్ చేసి వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సెబ్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, అమ్మినా తమకు సమాచారం అందిస్తే దాడులు నిర్వహించి, సారా అమ్మే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటి రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ వి లోకనాథ

**కర్నూలు విద్య, ఆగష్టు 1, ప్రభాతవార్త:** డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటి రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ వి లోకనాథ గురువారం బాధ్యతలుచేపట్టారు. ఈయన ప్రస్తుతం కుప్పంలో ద్రవిడియన్ యూనివర్శిటిలో బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ మరియు డీన్‌గా విధులు నిర్వర్థిస్తున్నారు. అలాగే ద్రవిడియన్ యూనివర్శిటిలో బోర్డు అఫ్ స్టడిస్ ఛైర్మన్, అడిషనల్ కంట్రోల్ అఫ్ ఎగ్జామినేషన్స్ ఐ క్యూ ఎ సి డైరెక్టర్, డీన్ సిడిసి అకాడమిక్ అఫైర్స్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన అనుభవం ఉంది.ప్రొఫెసర్ వి లోకనాథ గతంలో రాయలసీమ యూనివర్శిటిలో జువాలజి విభాగంలో ప్రొఫెసర్‌గా సిడిసి డీన్ తదితర హోదాల్లో పనిచేశారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. అందరి సహకారంతో యూనివర్శిటి అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో యూనివర్శిటి ఇంచార్జీ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ పి షేక్‌షా వలి ఖాన్, ఇంచార్జీ ప్రిన్సిపాల్ డా.ఎం జహనరా, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా పింఛన్ల పంపిణీ

**గడివేముల, ఆగస్టు01, ప్రభాతవార్త;** మండలవ్యాప్తంగా గురువారంనాడు ఉదయం 6 గంటల నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఇంటింటా ప్రారంభమయ్యింది. మండల కేంద్రమైన గడివేములలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లను పంపిణీ చేశారు. మండలవ్యాప్తంగా మొదటిరోజే దాదాపుగా పూర్తిస్థాయిలో పింఛన్లను ఉద్యోగులు, కూటమి నాయకులు ఇంటింటికి తిరిగి పింఛన్‌దారులకు పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకుల ఆధ్వర్యంలో పింఛన్‌దారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 1, ప్రభాతవార్త: ఎన్టీఆర్** భరోసా పింఛన్ల కార్యక్రమం విజయవంతంగా నడిపిస్తున్నామని కర్నూలు నగర పాలక సంస్థ కమిషనరు రామలింగేశ్వర్ అన్నారు. కర్నూలు నగరంలో గురువారం ఉదయం 51వ వార్డు సచివాలయ పరిధిలో పింఛన్ల పంపిణి కార్యక్రమంలో కమిషనరు పాల్గొని నగదును పంపిణి చేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ట్యాంకును శుభ్రపరిచిన అధికారులు

**కొత్తపల్లి, ఆగష్టు 1, ప్రభాతవార్త:** మండల పరిదిలోని ముసలిమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నీటి ట్యాంకులో ఉడత పడి చనిపోయింది. దీంతో ప్రభాతవార్త గురువారం నీళ్ళ ట్యాంకులో ఉడత చనిపోయినా పట్టించుకోరా పేరున శీర్షిక వెలువడింది. స్పందించిన సర్పంచ్ జమిలా బీ హెచ్ఎం సుధాకర్‌లు పాఠశాల సిబ్బంది అధికారులతో చెప్పి గురువారం నీటి ట్యాంకు నుంచి ఉడత కలేబరాన్ని తీసి శుభ్రం చేయించారు. ఇక మీదట విద్యార్థులకు ఎలాంటి సమస్య చూసుకుంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ మాజీ మండల వైస్ ఎంపీపీ మహబూబ్ బాష, పంచాయితీ కార్యదర్శి షహిన్‌షా ఉన్నారు.

## కొత్తపల్లి ఎంఈఓగా బ్రహ్మం నాయక్

**కొత్తపల్లి, ఆగష్టు 1, ప్రభాతవార్త:** మండల విద్యాశాఖాధికారి-1 ఎఫ్‌ఎసిగా (ఫుల్ అడిషనల్ చార్జీ) బ్రహ్మం నాయక్ గురువారం స్థానిక ఎమార్సీ భవనం నందు బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం వెలుగోడు మండల ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్నారు. కొత్తపల్లి ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాములు పదవీ విరమణ పొందడంతో ఈయన పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. విద్యార్థులకు సమస్యలు ఉన్నా, ఉపాధ్యాయులకు సమస్యలు ఉన్నా పరిష్కారం దిశగా పనిచేస్తానన్నారు. ఉపాధ్యాయులుకూడ విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఏవరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఇనాయతుల్లా, రిటైర్డు ఎంఈఓ శ్రీరాముల ఉన్నారు.

## ప్రతి వైద్యుడు నిరంతర విద్యార్థి

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ప్రతి వైద్యుడు నిరంతర విద్యార్థి అని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ అన్నారు. గురువారం కర్నూలు మెడికల్ కళాశాలలోని మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌లో ఎన్ఎంసి గైడ్‌లైన్స్ మేరకు ఎంఈయు కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ డా.సింథియా సుభప్రభ అధ్వర్యంలో బెసిక్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో 3 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ అసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి హాజరుకావడం జరిగింది. ఈసందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు విద్య నేర్పే గురువులు తమ టీచింగ్ మెలకువలను నిరంతరం మెరుగుపరచుకోవాలని అప్పుడే వారు మంచి గురువులుగా మారతారన్నారు. సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ టీచింగ్ చేయడం తనకు ఎంతో ఇష్టమని వైద్య విద్యార్థులకు మంచి మెలకువలతో విద్య నేర్పితే అలాంటి గురువులను జీవితాంతం గుర్తించుకుంటారన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో నోడల్ సెంటర్ అయిన భాస్కర మెడికల్ కళాశాల నుంచి అబ్జర్వర్‌గా డా.కవిత హాజరుకావడం జరిగింది. ఈకార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డా.రేణుకా దేవి, డా.హరిచరణ్ మరియు ఎంఈయు సభ్యులు డా.విజయానంద్ బాబు, డా.లక్ష్మీ, డా.విశాల, డా.అరుణ, డా.కుముద, డా.భానుప్రకాష్, డా.కోటేశ్వర్‌రావు మరియు 30 మంది వైద్యులు శిక్షణ కొరకు హాజరుకావడం జరిగింది.

## చౌడేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**వెలుగోడు, ఆగష్టు 1, ప్రభాతవార్త:** పట్టణంలోని చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో అషాడమాసాన్ని పురష్కరించుకొని చీర సారే సాంప్రదాయంలో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబాల తరుపున మహిళలు భక్తి శ్రద్ధలతో దేవాలయం నుండి పురవీధుల గుండా నడుస్తు చౌడేశ్వరీదేవి అమ్మవారికి చీర సారే తీసుకువచ్చి సాంప్రదాయబద్ధంగా సమర్పించారు. మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బెల్ట్‌షాప్ నిర్వాహకుడు అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు

బేతంచెర్ల, ఆగస్టు1, ప్రభాతవార్త: పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన పి.శేఖర్ అనే బెల్ట్‌షాప్ నిర్వాహకుడిని గురువారం అరెస్ట్ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎం.వి.రమణ తెలిపారు. సంజీవనగర్ సమీపంలోని రైల్వే గేట్ల వద్ద కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లను అక్రమంగా విక్రయిస్తుండగా సమాచారం మేరకు దాడిచేసి అతని వద్ద నుండి 40 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి డోన్ కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

## ప్రతిరైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

**దేవనకొండ,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి సురేష్‌బాబు తెలిపారు. గురువారం మండలంలోని పొట్లపాడు గ్రామం నందు వ్యవసాయాధికారి సురేష్‌బాబు ఆద్వర్యంలో ఈపంట నమోదు కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి రైతు సేవ కేంద్ర సిబ్బంది ద్వారా పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ యోగి,విఏఏలు అబ్దుల్ సలాం,సురేంద్ర,రైతు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలించింది - ఎమ్మార్పీఎస్ నాయకులు

**బేతంచెర్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమం ఫలించిందని ఎమ్మార్పీఎస్ డోన్ నియోజకవర్గ అధ్యక్షులు నత్తి సత్యం, మండల గౌరవాధ్యక్షులు జి.మద్దిలేటి, అధ్యక్షులు ఎస్.మాధవస్వామిలు అన్నారు. గురువారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ ఉండాల్సిందేనని తీర్పు ఇవ్వడాన్ని హర్షిస్తూ స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్ల కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎంతో మంది మాదిగ అమరవీరుల త్యాగఫలమే ఈ తీర్పు అని వారన్నారు. వారి త్యాగాలు ఎప్పటికి చిరస్మరణీయమని కొనియాడారు. వారితోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 30ఏళ్ల మాదిగాల పోరాటం ఫలించింది

**గోనెగండ్ల ఆగస్టు 1 ప్రభాతవార్త :** గత 30 సంవత్సరాల మాదిగల పోరాటం ఫలించిందని ఎంఆర్‌సీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహదేవ అన్నారు.ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్‌లలో వర్గీకరణను సమర్థిస్తు సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం హర్షించ దగ్గ విషయమని మహదేవ అన్నారు.గురువారం సాయంత్రం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో గోనెగండ్ల బస్టాండ్ ప్రాంగణం నందు అంబేద్కర్,మందాకృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.స్వీట్లు పంచుకొని అనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు అడ్వకేట్ వెంకటేశ్వరులు,దస్తగిరి,రంగ,పవన్,నగేష్, దేవసహాయం,చంద్రన్న,రాజేష్,శ్రీనివాసులు,రాజు,మునిస్వామి,రవి,రాజు,పాల్గొన్నారు.

## ఎస్‌సి రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

:- దళిత సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి

**హొళగుంద,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ఎస్‌సి రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిందని దళిత సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి,సిద్దార్థ స్కూల్ కరస్పాండెంట్ చిదానంద,చిన్నహ్యాట నాగరాజు,దుర్గాప్రసాద్‌లు అన్నారు. గురువారం హొళగుందలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మందాకృష్ణ మాదిగ 30సం॥ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రాణత్యాగాలు చేసి అమరులైన మాదిగ ముద్దుబిడ్డలకు ఈ విజయం అంకితం చేశారన్నారు. మాదిగలకు 59ఉప కులాలకు నేడుస్వాతంత్ర్యం వచ్చిందని చెప్పుకోవచ్చన్నారు. సుప్రీం కోర్టు ఏడుగురు జడ్జిల విధించిన ధర్మాసనంలో జస్టిస్ చంద్రాచూర్ నేతృత్వంలో తీర్పు వెల్లడించడం చాలా సంతోషదాయకమన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగ బిడ్డలందరిని ఒక తాటిపై నడిపించిన ఘనత మందాకృష్ణ మాదిగదేనని ఏమిచ్చినా ఈరుణం తీర్చుకోలేమని ఒకరకంగా చెప్పాలంటే అణగారిన వర్గాలకు మందాకృష్ణ మాదిగ అలాగే దేశప్రధాని మోడీ,సిఎం చంద్రబాబునాయుడులు మాట నిలబెట్టుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఎస్‌సి వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేశారన్నారు. ఇప్పుడు కూడా ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారన్నారు. ఎస్‌సి వర్గీకరణకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి చిదానంద,వెంకటేష్,నాగేంద్ర,ఈరన్న,బసప్ప,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పై ఉన్నతస్థాయి కమిటీ వేసి నిజాలు నిగ్గు తేల్చాలి - ఏఐఎస్ఎఫ్

**బేతంచెర్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:** స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరుగుతున్న అవకతవకల పై ఉన్నతస్థాయి అధికారుల కమిటీని వేసి నిజాలు బహిర్గతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మండల అధ్యక్షులు ప్రదీప్‌లు గురువారం డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు విద్య పేరుతో వెచ్చిస్తున్నా క్షేత్రస్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలోను, పౌష్ఠికమైన ఆహారాన్ని అందించడంలోను ఎన్నో లోపాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. ఇందులో బేతంచెర్ల కేజీబీవీ పాఠశాలలో నిర్వాహకులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అలాగే నాణ్యమైన విద్యను సైతం అందించడంలేదన్నారు. దీని పై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ మధుకు వినతిపత్రం అందజేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కమిటీ వేయాలని మరోసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏదైనా లోపాలను ప్రశ్నిస్తే హెడ్ ఆఫ్ ద ఇనిస్టిట్యూట్‌గా వ్యవహరిస్తున్న వారు అసత్యారోపణలు అంటూ నిలదీసే విద్యార్థి సంఘాల పై బురద చల్లేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. ఇలాంటి అధికారుల పై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్ఠికాహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కిరణ్, అనిల్, సురేంద్ర, మహబూబ్, ఇలియాస్, సుదర్శన్ తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మీర్జాపురం వ్యక్తికి కొలిమిగుండ్లలో పింఛన్ పంపిణీ చేసిన అధికారులు

**కొలిమిగుండ్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామానికి చెందిన గువ్వల కృష్ణారెడ్డి అనే వ్యక్తికి అధికారులు గురువారం కొలిమిగుండ్లలో పింఛన్ పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళితే గువ్వల కృష్ణారెడ్డి గత మూడు వారాల కిందట మోటర్ సైకిల్ ప్రమాదంలో గాయపడి కాలు ఫ్యాక్చర్ అయి కొలిమిగుండ్లలో ఉంటున్న ఆయన తమ్ముడైన గువ్వల వెంకటేశ్వరరెడ్డి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న సచివాలయ అధికారి సు బ్రహ్మణ్యం గువ్వల కృష్ణారెడ్డికి పింఛన్ అందజేశారు. కాలు విరిగినప్పటికి నా దగ్గరకు వచ్చి పింఛన్ అందజేసిన సిబ్బందికి గువ్వల కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం తీర్పు హర్షణీయం

**కొలిమిగుండ్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని కొలిమిగుండ్ల మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇరికమాను నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన శుభసందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇరికమాను నాగేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం వరకు టపాసులు పేల్చుతూ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. అనంతరం సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ మండల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుడు మరియు తదితర ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగిశెట్టిపల్లె పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం

**కొలిమిగుండ్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని నాగిశెట్టిపల్లె ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు అన్వర్, పోలేశ్వరి, గురులక్ష్మిలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే 5వ తరగతి చదువుతున్న విద్యార్థి గిరిష్ నాయక్ శ్రీకాళహస్తి గురుకుల పాఠశాలకు 6వ తరగతికి ఎంపికచేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఇదే గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న పాఠశాలకు చెందిన రజిత కుమారి అనే విద్యార్థి కోవెలకుంట్ల గురుకుల పాఠశాలకు 5వ తరగతికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అబ్దుల్ కలాం, టీడీపీ ప్రచార కార్యదర్శి ఎం.వెంకట శివరామిరెడ్డి, ఆంద్రా సురేష్, చల్లా పుల్లయ్య, నరసయ్య, సురేంద్ర మరియు ఎమ్మార్సీ సిబ్బంది, పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు టంగుటూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు, ఎంపిహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఆగస్టు 1వ తేది నుండి 8వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలు జరపాలన్నారు. ఈ మేరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. తల్లిపాలల్లో మంచి పోషక విలువలు మరియు మినరల్స్, విటమిన్స్ ఉండడం వల్ల బిడ్డ పెరుగుదలకు, ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తాయని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శివశంకరుడు, ఎంపిహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ జి.సరస్వతి, ఎంఎల్‌హెచ్‌పీ రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆయాలు మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాటికి నేటికి ఏనాటికైనా ధర్మానిదే విజయం

**- మాదిగ అమరవీరుల ఆశయమే మా లక్ష్యం - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శివనారాయణ మాదిగ**

**బనగానపల్లె, ఆగస్టు1, ప్రభాతవార్త:** సమాజంలో నాటికి నేటికి ఏనాటికైనా ధర్మానిదే విజయమని ఎస్సీ వర్గీకరణ తీర్పుతో రుజువైందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శివనారాయణ మాదిగ అన్నారు. గురువారం సుప్రీం కోర్టు ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు అనుగుణంగా తీర్పు రావడాన్ని హర్షిస్తూ స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. 30 సంవత్సరాల ఉద్యమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఎంతో మంది ప్రాణత్యాగం చేసిన తరువాత వచ్చిన ఈ విజయం చరిత్రాత్మకమైందని మరోమారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జాతీయ నాయకులు కడియాల జయరాముడు మాదిగ, మండల అధ్యక్షులు శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రహ్లాద మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు పెద్దస్వామి మాదిగ, ఎంఎస్ఎఫ్ బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు మనోహర్ మాదిగ, సీనియర్ నాయకులు యాగంటిపల్లె సుబ్బరాయుడు మాదిగ, నాగన్న మాదిగ, వీహెచ్ఎస్ మండల అధ్యక్షులు ఎర్రగుడి శివుడు, మధు మాదిగ, హరికృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

:- తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు

**ఆలూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ది సాధ్యమని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు అన్నారు. గురువారం మండల పరిధిలోని అరికెర గ్రామంలో పెన్షన్ లబ్దిదారులకు ఉదయం 6గంటలకే అధికారులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పించన్ పంపిణీ చేయడం జరిగింది. అరికెర గ్రామ సర్పంచ్ కుప్పగల్ నాగరాజు,వైస్ సర్పంచ్ కురువ లక్ష్మీనారాయణ,యువ నాయకులు బడిగే గోవిందు,చక్రాల ఆనంద్,కామవరం వీరేష్,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్,కురువ శేషన్న,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌వర్మ

**వెల్దుర్తి,ఆగస్టు1,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండల నూతన తహశీల్దార్‌గా చంద్రశేఖర్‌వర్మ గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేస్తున్న అనంత ఆచారి ఇటీవలె బదిలీ కాగా ఎన్నికల ముందు ప్యాపిలి నుంచి కడప జిల్లాకు వెళ్లి చంద్రశేఖర్‌వర్మను వెల్దుర్తి తహశీల్దార్‌గా నియమిస్తూ కర్నూలు జిల్లాకలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు.జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు వెల్దుర్తి తహశీల్దార్‌గా వచ్చిన ఆయనకు డిటి ధనుంజయరెడ్డి,ఆర్ మస్తాన్,వీఆర్వోల సంఘం అధ్యక్షులు బి.వి.రమణారెడ్డి, వీఆర్వోలు ,గ్రామసేవకులు స్వాగతం పలికారు.పూలబోకె అందించి శాలువ,పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యపరమైన సమస్యలన్నీ పరిష్కరిస్తూ అందుబాటులో ఉండి మండలంలోని ప్రజలకు,రైతులకు సేవలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిటి ధనుంజయరెడ్డి,సర్వేయర్ హేమంత్‌రెడ్డి,ఆర్ఐ మస్తాన్,వీఆర్వోలు బి.వి.రమణారెడ్డి, ఉమ్మన్న,మౌలాలి,యల్లక్రిష్ణ,రామక్రిష్ణ,ప్రసాద్‌బాబు,మద్దిలేటి,పద్మ,జూనియర్ అసిస్టెంట్ మేరి,సిబ్బంది మనోహార్,రవి,శ్రావణ్,గ్రామసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల అభ్యున్నతి తెదేపాతోనే సాధ్యం..!

**ఆదోని,ఆగస్టు 1,ప్రభాతవార్త :** పేదప్రజల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఉమాపతినాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని ఆర్టీసి కాలనీ,శివశంకర్‌నగర్ కాలనీల్లో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ ఇంటింటికి తిరిగి అందచేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని పట్టణ,గ్రామ నాయకులు,సచివాలయ ఉద్యోగులతో కలిసి పెన్షన్‌దారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నారన్నారు. పెన్షన్లు రూ.4వేలకు పెంచిన ఘనత సిఎం చంద్రబాబుదేనన్నారు. అలాగే దివ్యాంగులకు రూ.6వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ,గ్రామీణ మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవేంద్రప్ప,మాజీ ఎల్ఎల్‌సి చైర్మన్ రామస్వామి,బాబునాయుడు,శ్రీనివాస్ ఆచారి,శ్రీనివాస్‌చౌదరి,ఈరన్న,చాంద్,రవి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో పెన్షన్ల పంపిణీ :- టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని ఇందిరానగర్‌లో ఇందిరానగర్ టిడిపి ఇంచార్జ్,న్యాయవాది ఐసి రామకృష్ణ మున్సిపల్ కమీషనర్ రామచంద్రరెడ్డితో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్‌టిఆర్ భరోసా పించన్లు అందచేశారు.

## ఎస్పీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

--మందక్రిష్ణ కృషి వల్లే వర్గీకరణకు అడుగులు...

**వెల్దుర్తి,ఆగసు1,ప్రభాతవార్త :** ఎస్పీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం అని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.బజారు,నాయకంటి గిడ్డయ్య అన్నారు.ఈ సందర్భంగా వెల్దుర్తి పట్టణంలోని పాతబస్టాండ్‌లో గురువారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల్లో ఉన్న 59 ఉపకులాలకు ఈ రోజు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీలతో విధించిన ధర్మాసనంలో జస్టీస్ చంద్రచూడ్ నేతృత్వంలో తీర్పు వర్గీకరణకు అనుకూలంగా రావడం సంతోషకరమన్నారు.ఇదంతా గత 30 సంవత్సరాలుగా మందక్రిష్ణ చేస్తున్న కృషి వల్లే వర్గీకరణకు అడుగులు పడ్డాయన్నారు.సుప్రీంకోర్టుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఎం.బజారు, నాయకంటి గిడ్డయ్య, సీనియర్ నాయకులు ఐజయ్య, మోష, బాలరాజు, సూర్యచంద్ర,రెడ్డి పోగుప్రకాష్ ,వెంకటరమణ,వనంలబజారు ,సొలురాజు,వెంకటేష్,ఆర్ఎంపి వైద్యులు డాక్టర్.సుంకన్న,మహేష్ ,నాగశేషు తదితరులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Groundnut Kadiri -6 (K 6) Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website https://indiaseeds.enivida.com from 02.08.2024, 13.00 hrs. The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 24.08.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 24.08.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2024-25/
Date: 01.08.2024

Regional Manager
National Seeds Corporation
Secunderabad

## బాధితుల పట్ల మర్యాదగా వ్యవహారించాలి -కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్



**వెల్దుర్తి,ఆగస్టు1,ప్రభాతవార్త :** న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహారించాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పోలీస్ అధికారులకు సూచించారు.వెల్దురి పోలీస్‌స్టేషన్‌ను,బొమ్మిరెడ్డిపల్లిలో ఉన్న పికెట్‌ను గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను ఆయన పరిశీలించారు.నేరాల వివరాలను సిఐ మధుసూధన్‌రావు,ఎస్సై సునీల్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.న్యాయంకై పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలైన చెరుకులపాడు,మల్లెపల్లి,బొమ్మిరెడ్డిపల్లిలో ఏర్పాటుచేసిన పికెట్లలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐ నాగరాజుయాదవ్,వెల్దుర్తి సిఐ మధుసూధన్‌రావు,ఎస్సై సునీల్‌కుమార్,పోలీస్‌సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇద్దరు కిడ్నాపర్లు దొరికారు .. మరోకరి కోసం గాలిస్తున్నాం - కోడుమూరు సిఐ



**గూడూరు,ఆగస్టు 1, ప్రభాతవార్త :** గత నెల 29వ తేదిన గూడూరు పట్టణంలో బంగారు వ్యాపారి డమాం వెంకటేశ్వర్లును గుర్తు తెలియన దుండగులు కిడ్నాప్ చేసిన విషయం తెలిసిందే. ఈ కిడ్నాప్ సంఘటనపై గురువారం కోడుమూరు సిఐ ముస్సు రుద్దీన్ కిడ్నాప్‌కు పాల్పడిన ముగ్గురు దుండగలల్లో ఇప్పటి వరకు ఇద్దరిని పొదుపులోకి తీసుకొన్న విషయంపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బంగారు వ్యాపారిని కిడ్నాప్ చేసిన సంఘటనలో గూడూరు మండలం పొన్నకల్లు గ్రామానికి చెందిన బోయ కొండయ్య,గాండ్ల నరసింహులను అదుపులోకి తీసుకున్నామని, మరో వ్యక్తి కోసం ఇంకా గాలిస్తున్నామన్నారు. ఆ దుండగుడు దొరికిన తరువాత కిడ్నాప్‌కు సంబంధించిన కారణాలను వెల్లడిస్తామని సి.ఐ చెప్పారు. ఈ మేరకు అదుపులోకి తీసుకున్న వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నామన్నారు. కిడ్నాప్ చేసిన సంఘటనపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాము వెంటనే కోడుమూరు,గూడూరు,సి.బెళగల్,గోనెగండ్ల,కర్నూలు పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు,సిబ్బందితో కలిసి ముమ్మరంగా గాలింపు చేసి 24 గంటల్లో కిడ్నాప్‌ను ఛేదించామన్నారు. ఈ సమావేశంలో గూడూరు ఎస్.ఐ హనుమంతయ్యలు ఉన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నిరుపేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రగూడూరు గ్రామంలో అర్హులైన పేదలకు సర్పంచ్ మంగమ్మబాయితో కలిసి పెన్షన్లను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఇచ్చిన హామిలను నేరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి వెళ్లి తెల్లవారకముందే పెన్షన్ల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలన్నింటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నేరవేరుస్తారని ఆశాభావం ధీమా వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఏఓ కరుణ సాగర్, మండల టిడిపి నాయకులు, హరినాథ్‌రెడ్డి, శివశంకర్ స్వామి, లింగాల స్వాములు, మా ంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రాస్ రెగ్యులేటర్ నుండి 25 వేల క్యూసెక్కుల నీటి విడుదల



**పాములపాడు, ఆగస్టు 1, ప్రభాతవార్త:** బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా బానకచర్ల క్రాస్‌రెగు ్యలేటర్ వద్దకు 25 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుండి విబిఆర్‌కు వెళ్లె తెలుగుగంగ కాల్వలకు 15 వేల క్యూసెక్కులు, గాలేరునగరి సుజలస్రవంతి కాల్వకు 8 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ చానల్ కాల్వకు 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఏఈ దేవేంద్ర తెలిపారు. ఇదిలా ఉండగా ఎస్కేప్ చానల్ కాల్వకు నీటి విడుదలను తగ్గించి తెలుగుగంగ కాల్వకు నీటి విడుదల పెంచారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి బిసి



**నంద్యాల, అగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. గురువారము రాష్ట్ర ముఖ ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పర్యటన సందర్భముగా బిసి గురువారము ఉదయమే శ్రీశైలం చేరుకున్నారు. అక్కడ స్వామి దర్శనముగా మంత్రి వెళ్లగా దేవస్థాన వేద పడింతులు, ఈఓలు పూర్ణకుబాబిషేకములో బిసి జనార్ధనరెడ్డి అలయంలోకి తీసుకుని పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేసి అయనను అశీర ్వదించారు.

# విద్యార్థులే హమాలీలు..

- యూనిఫాం మూటలను పిల్లలతో మోయిస్తున్న ఎంఈవో..
- ప్రభుత్వం అందిస్తున్న నిధులు పక్కదారి..
- కోసిగి విద్యాశాఖాధికారి-2 నిర్వాహకం..

**కోసిగి, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం యూనిఫామ్‌లను సరఫరా చేసింది..ప్రభుత్వం పగ్గాలు చేపట్టినరెండు నెలల అనంతరం బడి పిల్లలకు నోట్ బుక్కులతో పాటు యూనిఫాంలను అందించింది.. ఈ యూనిఫామ్ మూటలుజిల్లా కేంద్రం నుండి కోసిగి ఎంఆర్‌సీకి రావాల్సి ఉండగా అక్కడ స్థల సమస్యతో జెడ్‌పి హైస్కూల్‌లో నిలువ ఉంచారు..కాగా వచ్చిన ఈ యూనిఫాం మూటలకు సంబందించి మండలంలోని పలు పాఠశాలలకు తరలించేందుకు గానూ హమాలీలనుఏర్పాటు చేసుకోవాల్సి న విద్యాధికారి అక్కడే ఉంటున్న పాఠశాల పిల్లలతో యూనిఫాం మూటలను మోయిస్తూ వాటిని ఆటోలలోఇతర వాహనాలలో ఎక్కిస్తుండడం జరుగుతోంది.. కాగా ఈ యూనిఫాంలకు గానీ, నోట్ పుస్తకాలు పంపిణీకి సంబందించి గానీజిల్లా విద్యాధికారుల నుండి హామాలి చార్జీలను అందించడం జరుగుతోంది.. అయితే ఇక్కడ ఆ నిధులను నొక్కేసి ఇలా పిల్లలతోఎంఈవో-2 ఇలా బరువు కలిగిన మూటలను మోయిస్తుడ డం గమనార్హం..గతంలో కూడా ఈ ఎంఈవో-2 పలుమార్లు పిల్లలతోఇలా చేయిస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటనలు ఉన్నాయి.. అయినా కూడా ఈ విద్యాది కారిమరోసారి ఇలా విద్యార్థులతో మూటలు మోయిస్తుండడంతో తరగతిలోని పాఠాలను వినకపోవడంతో పాటు క్లాసులను ఎగ్గొటి ఇలాపనులు చేసేందుకు వస్తున్నట్లు తెలుస్తోంది.. కాగా ప్రభుత్వం అందిస్తున్న ఎంఆర్‌సీ నిధులు కూడా పక్కదారి పట్టించి ఈ అధికారి తానే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ మండలంలో చెలామణి అవుతున ్నట్లు తెలుస్తోంది..ఈ పనులకు హమాలీలను ఏర్పాటు చేయాల్సి న ఎంఈవో-2 ఇలా విద్యార్థులే హమాలీలు మార్చడంతో వారి తల్లిదండ్రులు అధికారులపై మండిపడుతున్నారు..అంతేకాక ఎంఈవో-2 మాత్రం పాఠశాలలకు తనిఖీలకు వెళ్లిన సమయంలో తాను పూజారినని అక్షింతలు చల్లుతూ ఉపాధ్యాయులతలలపై అక్షింతలు చల్లుతూ వారి నుండి కానుకలను తీసుకుంటున్నట్లు





సమాచారం..విద్యాధికారి విద్యపై ఎలాంటి శ్రద్ద చూపకఇలా పూజారినంటూ శో ్లకాలను వల్లిస్తూ..జపాలను పలుకుతూ పాఠశాలల్లో తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున ్నట్లుపలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తునా ్నరు..మరి ఇలాంటి అధికారి వల్లనే కోసిగి మండలంలో అక్షరాస్యత ఇంకా తగ్గుదల అవుతోందని, తగ్గుతోందని విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు.. పాఠాలు వినాల్సి న విద్యార్థులతో మూటలు మోయిస్తుండడంతోచిన్న వయసులో వారి నడుం వంచిపోయి అంగవైకల్యం ఏర్పడే పరిస్థితి ఉంటుందని వైద్యులు తెలుపుతునా ్నరు..చిన్న వయస్సు వారిని హమాలీలుగా మార్చుతున్న ఈలాంటి విద్యాధికారిని తొలగించాల్సి న అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, అలాగేవిద్యార్థి సంఘాలు జిల్లా అధికారులను కోరుతున్నారు..ఈ విషయంపై వివరణ తెలుసుకునేందుకు ఎంఈవో-2 ఫోన్ చేయగా ఫోన్‌ను పక్కన పెట్టి ఎంతకు తీయలేదు.. అయితేఇదే విషయాన్ని ఎంఈవో-1 దృష్టికి తీసుకెళ్లగా యూనిఫాం మూటలను విద్యార్థులతో మోయించుకూడదని, అందుకు తగిన హమాలీలను ఏర్పాటు చేసుకోవాల్సిందేనని తెలిపారు..

## నీటిపారుదల ఎత్తిపోతల ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయండి

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని ఎత్తిపోతల పథకాలకు సంబంధించి నీటిపారుదల శాఖకు నిధులు మంజూరు చేసి రైతాంగాన్ని అదుకోవాలని కోరుతూ శ్రీశైలం పర్యటకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడుకు కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాయం గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకంకు సంబంధించిన ఎత్తిపోతల పరికరాలను కొంతమంది దుండంగులు ధ్వంసం చేయడం జరిగిందని వాటి మరమ్మత్తులకు ప్రభుత్వం నుండి తక్షణమే నిధులు విడుదల చేసి సాగునీటిని అందించేందుకు దోహదపడాలని ముఖ్యమంత్రిని కోరారు. అలాగే జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీకి సంబంధించిన విషయాలను వివరిస్తు పార్టీ అధినేత చంద్రబాబుకు మరోక వినతి అందజేశారు. జిల్లాలోని కర్నూలు, పత్తికొండ, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, అధోని, ఆలూరు నియోజకవర్గాల్లో పార్టీకి పనిచేసినటువంటి కొంతమంది పదవులను అశిస్తున్నారని అలాంటి వారికి తగిన ప్రాధాన్యత కల్పించి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించి ప్రొత్సహించాలన్నారు.



## ఎన్‌డిఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..! :- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్



**ఆలూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త :** తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. గురువారం మండల పరధిలోని అరికెర గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వీరభద్రగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎం గోపి,ప్రేమావతి దంపతుల కుమారుడు అనీష్ కుమార్,కూతురు తనుశ్రీలు ఇద్దరికి లివర్ ట్రాన్స్‌లేషన్ భాదితుల ఇంటికి వెళ్లి రూ.10వేల పెన్షన్ వారికి అందచేశారు. అనంతరం వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఈరన్న,వన్నూరువలి,సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## డోన్ విద్యుత్ సబ్‌డివిజన్ డిఇగా నాగేంద్ర డోన్ పూర్వ విద్యార్థే నేడు డిఇగా



**డోన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** డోన్ విద్యుత్ సబ్‌డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా (డిఇ) టి నాగేంద్ర గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇదివరకు అనంతపురం ట్రాన్స్‌కో డిఇగా విదులను నిర్వహించేవారు. డోన్‌లో డిఇగా విద్యులను నిర్వహిస్తున్న రమణారావు గత జూన్ మాసంలో పదవీ విరమణ చేయడంతో ఆ స్థానంలో అనంతపురంనుంచి నాగేంద్రను డోన్ డిఇగా బదిలీ చేస్తూ కార్పోరేషన్ ఆదేశాలను జారీచేసింది. దీంతో నాగేంద్ర డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బాద్యతలను తన చాంబర్‌లో గురువారం తీసుకోవడంతో డోన్ విద్యుత్ సబ్‌డివిజన్‌లోని ఎఇలు మద్దిలేటి, రాఘవేంద్ర ప్రసాద్, నాగేశ్వరరెడ్డిలు మర్యాదపూర్వకంగా పూలబొకేలను ఇచ్చి స్వాగతించారు.

**నాటి ఎస్‌కెపి హైస్కూల్ విద్యార్థే నేడు అధికారిగా...** అనంతపురంనుంచి బదిలీ కాబడిన డోన్ డిఇ నాగేంద్ర డోన్ పట్టణంలోని ఎస్‌కెపి హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థి కావడం విశేషం. 1986 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన నాగేంద్ర విద్యార్థి దశనుంచి కూడా ఎంతో సౌమ్యంగా ఉంటూ నిజాయితీగా, నిక్కచ్చిగా వ్యవహరిస్తూ చదువులో టెన్స్ సి సెక్షన్‌లో ఎంతో ప్రతిభను కనబరచేవాడని సహ పూర్వ విద్యార్థులు తెలిపారు. స్థానికుడైన నాగేంద్ర తన సొంతూరిలోనే ఒక ఉన్నత అధికారిగా రావడంతో పట్టణ వాసులు సంతోషం వ్యక్తంచేసారు. తన విదినిర్వహణలో సొంతూరికి సేవచేసే బాగ్యం కల్గినందుకు ఎంతో ఆనందంగా ఉందని దాన్ని మాటల్లో చెప్పలేనని ఈసందర్భ ంగా నాగేంద్ర స్పష్టంచేసారు. డోన్ డిఇగా నాగేంద్ర రావడంపట్ల 86బ్యాచ్ పూర్వ విద్యార్థులు సిద్దే ్శ్, వాసు, శ్రీనివాసభట్, జగన్, ఆర్‌టిసి భగవాన్, చంద్రహాస్, క్రిష్ణప్రసాద్, అడ్వకేట్ మహేష్, ఫణి, రామక్రిష్ణారెడ్డి, సర్వే సుబ్బయ్య, సందు నాగరాజు, రవిప్రకాష్, శ్రీధర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు.

## కర్నూలు రూరల్ తహాశీల్దార్‌గా భాద్యతలు చేపట్టిన రమేష్‌బాబు



**కర్నూలు రూరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త :** కర్నూలు రూరల్ తహాశీల్దార్‌గా రమేష్‌బాబు గురువారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో పదవీ భాద్యతలు చేపట్టారు. ఎన్నికల ముందు కల్లూరు తహాశీల్దార్‌గా పనిచేసిన ఈయన ఎన్నికల విధుల్లో భాగంగా ఇతర జిల్లాకు బదిలీపై వెళ్లారు. కర్నూలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పదవి భాద్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది,విఆర్ఓలు ఆయనకు పూలమాలతో ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో మళ్లీ ఈ కార్యాలయానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అధికారులు సమన్వయంతో కర్నూలు రూరల్ మండలంలోని సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ శివ,మండల సర్వేయర్ సుధాకర్,విఆర్ఓలు,విఆర్ఏలు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుదే..! :- ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు



**పత్తికొండ,ఆగస్టు 1,ప్రభాతవార్త :** వృద్దాప్య,వితంతు,వికలాంగుల పెన్షన్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేని పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు అన్నారు. గురువారం పట్టణం లోని 18వ,19వ వార్డు బూత్ ఇంచార్జ్‌లు ఉరుకుంది యాదవ్,ఎరుకల రామాంజనేయులు,సచివాలయ సిబ్బందితో కలిసి కుమ్మరివీధిలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను ఏప్రిల్ నెల నుంచి పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని గాడితప్పిన పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నారన్నారు. సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎ.బి.సి.డి.క్యాటగైరైజేషన్ నేనే తీసుకువచ్చా:ముఖ్యమంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు01,ప్రభాతవార్త :** ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గురువారంనాడు శ్రీశైలం భ్రమరాంబా, మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థమై వచ్చారు.తదనంతరం శ్రీశైలం జలాశయం వద్దకు చేరుకోని గంగమ్మకు జలహారతీ ఇచ్చారు.తదుపరి సుండిపెంట వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ సామాజీక న్యాయం అనేది అందరికి జరగాలనే తెలుగుదేశం పార్టి సిద్దంతం అని అన్నారు.ఈ రోజే ఒక వార్త వచ్చిందని తెలిసింది సుప్రీంకోర్టు ఏదైతే ఉందోషేడ్యుల్ట్‌కులాల కోసం ఏబిసిడి వర్గికరణ ఒక సబబు అని ఒక నిర్ణయం చేసిందని అన్నారు.నేను ఎప్పుడు ఒక విషయం చెప్తుంటనాను ఒకరని కాదు అందరికి న్యాయం జరగాలని కోరుకుంటాను అన్నారు.అందుకే 1996,1997లో రామచంద్రరావు కమీషన్ వేసి ఆర్ధ ్క పరిస్థితులను ఆధ ్యయనం చేసిన తరువాత ఎబిసిడి వర్గికరణ నేనే తీసుకోని వచ్చానని తెలిపారు.తరువాత అది డిఫ్‌రెంట్ కోర్టులలో చాలేంజ్ అయి ఇప్పటి వరకు అనేక విధాలల్లో ముందుకుపోయి ఈ రోజు దాని ్న 7 జడ్జస్‌కు బెంచ్‌స్ ఈ రోజు దృవికరించి దానిని కూడా అమొదించారని వ్యాక్యనించారు.జనాబా ధామాషా ప్రకారం ప్రతి కులానికి,ప్రతి మతానికి న్యాయం చేయడం తెలుగుదేశం కోరుకుంటుందని తెలపారు.

## పేదలకు అండగా ఎన్.టి.ఆర్.భరోసా -ఎమ్మెల్యే



**జూపాడుబంగ్లా,ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఎన్.టి.ఆర్. భరోసా పథకంతో ప్రతి పేదవానికి అంధించి అండగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. గరువారం మండల పరిధిలోని తాటిపాడు గ్రామంలో లబ్దిదారులకు రూ.4 వేల రూపాయల పించన్లను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సి.యం.నిరంతరం శ్రమిస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వేంకటేశ్వర్లు యాదవ్, మరియ కృష్ణారెడ్డి, గోరిసాహెబ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టర్‌ను కలిసిన ఎమ్మిగనూరు తహాశీల్దార్



**ఆదోని,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు నూతన తహాశీల్దార్‌గా భాద్యతలు చేపట్టిన శేషఫణి గురువారం పట్టణంలోని సబ్‌కలెక్టర్ చాంబర్ నందు సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేశారు. తహ శీల్దార్ శేషఫణి ఎమి ్మగనూరు నియోజకవర్గ సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.